teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## రానున్న ఐదు రోజులపాటు ఉత్తర తెలంగాణలో మోస్తారు వర్షాలు

రాష్ట్ర ప్రజలకు చల్లటి కబురు తెలిపిన వాతావరణ శాఖ



.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 02 | సంచిక : 356 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 9 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# లోక్‌సభ ఎన్నికలపై ఈసీ దృష్టి

### తక్కువ ఓటింగ్ నమోదు ప్రాంతాలపై ఫోకస్

**లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లు పూర్తి చేస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. ఒక వైపు పోటీలో ఉండే అభ్యర్థుల ఖర్చు, ఎన్నికల నిర్వహణ, విధులు నిర్వహించే ఉద్యోగులకు ట్రైనింగ్ సెషన్‌లతో బిజీగా ఉన్న ఎన్నికల సంఘం. తక్కువ ఓటింగ్ నమోదు అవుతున్న ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): గత 2019 సాధారణ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా తక్కువ ఓటు శాతం నమోదు అయినా నియోజకార్గాలను గుర్తించింది. దేశ వ్యాప్తంగా ఎలాగైనా ఓటింగ్ శాతం పెంచడానికి ప్రత్యేక కార్యాచరణ ను సిద్ధం చేస్తోంది ఎలక్షన్ కమీషన్.ప్రజల తలరాతను మార్చే ఆయుధం ఓటు. ఓటు వేసే వయసు వచ్చిన ఓటు వేయడానికి ముందుకు రానివారు చాలా మంది ఉన్నారు. దీని వల్ల చాలా ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతోంది. ఇలా దేశ వ్యాప్తంగా తక్కువ ఓటింగ్ నమోదు అవుతున్న ప్రాంతాలను దాదాపు రెండు వందల నియోజకవర్గాలను గుర్తించింది సెంట్రల్ ఎన్నికల కమిషన్. ఇందులో టాప్ 50 జాబితా విడుదల చేసి, ఆ ప్రాంతాల్లో ఎందుకు తక్కువ ఓటింగ్ నమోదు అవుతుందో వివరాలు తెలపాలంటూ

మిగతా 2 లో






# డిసెంబర్ నుంచి ఆదాయం గణనీయంగా పెరుగుదల

### కాంగ్రెస్ సర్కార్ 3నెలల పాలనలో 4వేల కోట్ల అదనపు ఆదాయం

- కాంగ్రెస్ సర్కార్ 3నెలల పాలనలో 4వేల కోట్ల అదనపు ఆదాయం
- ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు
- అప్పులు చేయడంలోనూ తగ్గని ప్రభుత్వం
- ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణాలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్) డిసెంబర్ నుంచి రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరిగిందని గణాంకాలు చెప్తున్నాయి. ఫిబ్రవరి నాటికి మూడు నెలల్లోనే అదనంగా రూ.4వేల కోట్ల మేర అదనపు ఆదాయం వచ్చినట్టు ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. అధికారంలోకి

మిగతా 2 లో

## కవితకు కోర్టులో మళ్ళీ చుక్కెదురు

### మధ్యంతర బెయిల్ తిరస్కరిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు

### ఇప్పటికే కవిత కొడుకుకి ఏడు పరీక్షలు పూర్తి అయ్యాయి

### బెయిల్ అవసరం లేదు : ఈడీ

ఢిల్లీ, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యంతర బెయిల్ తిరస్కరిస్తూ సోమవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టు కాంప్లెక్స్‌లోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఈ మేరకు జడ్జి కావేరి భవేజా 21 పేజీల తీర్పు వెల్లడించారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారణ ఆలస్యం అవుతుండడంతో తన చిన్న కుమారుడి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వాలంటూ కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని, ఈ సమయంలో పిల్లవాడికి

మిగతా 2 లో



## వెంకట్రామిరెడ్డి ఎంపీగా పోటీ చేయడానికి అనర్హుడు : కిషన్ రెడ్డి

### ఫోన్ టాప్పింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కీలక వాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశించింది. ఈ తరుణంలోనే దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మనీలాండరింగ్ జరిగిందని ఆరోపించారు రఘునందన్ రావు. ఈకేసులో రాజ పుష్ప వెంకట్రామిరెడ్డి పేరు వినిపిస్తోందన్నారు. వెంకట్రామిరెడ్డికి



మిగతా 2 లో



## ఈ నెల 13న ప్రజల్లోకి రానున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

### చేవెళ్ల బహిరంగ సభతో ప్రచారానికి శ్రీకారం

.. వివరాలు 2లో

## బీజేపీ టాక్స్ టెర్రరిజం చేస్తోందంటూ సీతక్క ఫైర్

### బీఆర్ఎస్, బీజేపీ సెంటిమెంట్‌తో పాలిటిక్స్ చేస్తున్నాయి

### మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ సెంటిమెంట్‌తో పాలిటిక్స్ చేస్తున్నాయన్నారు. బీజేపీ టాక్స్ టెర్రరిజం చేస్తోందన్నారు. విద్య, బట్టలు ఆఖరికి అగర్ బత్తీల మీద కూడా జీఎస్టీ వేస్తున్న ఘనత బీజేపీదే అన్నారు. కాంగ్రెస్ పార్టీతో కరువు రాలేదని బీఆర్ఎస్ ఇచ్చిన కరువే ఇది



మిగతా 2 లో




# కవితకు కోర్టులో మళ్ళీ చుక్కెదురు

**మొదటి పేజీ తరువాయి**

తల్లి అవసరం ఉందని కవిత తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పరీక్షల నేపథ్యంలో బెయిల్ ఇవ్వాలని కోరారు. అయితే ఇప్పటికే ఆమె కుమారుడికి ఏడు పరీక్షలు పూర్తి అయ్యాయని, ఇప్పుడు బెయిల్ అవసరం లేదని కోర్టుకు ఈడీ తెలిపింది. పైగా కవిత రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి బయటకు వస్తే ఈ కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది. ఈ క్రమంలో 4వ తేదీన వాదనలు ముగియగా తీర్పు రిజర్వ్ చేసి తీర్పు నేటికి వాయిదా వేశారు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరీ భవేజా. ఈడీ వాదనలతో ఏకీభవిస్తూ ఇవాళ ఉదయం కోర్టు మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇప్పటికే ఆమె కుమారుడికి ఏడు పరీక్షలు పూర్తి అయ్యాయని, ఇప్పుడు బెయిల్ అవసరం లేదని ఈడీ కోర్టుకు తెలిపింది. పైగా కవిత రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి బయటకు వస్తే ఈ కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది. ఈడీ వాదనలతో ఏకీభవిస్తూ ఇవాళ ఉదయం కోర్టు మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇదిలా ఉండగా లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన కవిత మార్చి 26వ తేదీ నుంచి కవిత తీహార్ జైల్లో ఉన్నారు. కవితకు కోర్టు విధించిన 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. ఇవాళ కవితకు మధ్యంతర బెయిల్ నిరాకరించడంతో మంగళవారం మళ్లీ కోర్టు ముందు హాజరుపరుస్తారు. మరోవైపు కవిత సాధారణ బెయిల్ పిటిషన్‌పై మాత్రం ఈ నెల 20న ఇరుపక్షాల వాదనలు వింటామని కోర్టు ఇదివరకే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఆ పిటిషన్‌ను త్వరగతిన విచారణ చేప్టాలంటూ ఆమె కోర్టును ఆశ్రయిస్తూ మరో పిటిషన్ వేయనున్నట్లు తెలుస్తోంది.

# బీజేపీ టాక్స్ టెర్రరిజం చేస్తోందంటూ సీతక్క ఫైర్

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. హస్తం పార్టీ ప్రభంజనం నడుస్తుంది కనుక వ్యూహకర్తలతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని పీకేను ఉద్దేశించి అన్నారు. ప్రశాంత్ కిషోర్ ఫస్ట్ నుంచి తమకు వ్యతిరేకంగా ఉన్నారని రాహుల్ గాంధీ వద్ద పీకే వస్తే ఆయనన పక్కన పెట్టారని గుర్తు చేశారు. పీకే గతంలో బీఆర్ఎస్ కోసం పనిచేశారని ఆయన చెప్పింది ఏం కాలేదన్నారు. పీకే కంటే గొప్ప వాళ్లు తమకు ఉన్నారన్నారు. బీజేపీ గుడుల గురించి తప్పా బడుల గురించి మాట్లాడటం లేదన్నారు.

# వెంకట్రామిరెడ్డి ఎంపీగా పోటీ చేయడానికి అనర్హుడు : కిషన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

డబ్బులు చేరవేశామని రాధాకిషన్ రావు అన్నారు అని తెలిపారు. రాధాకిషన్ రావు స్టేట్‌మెంట్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేయాలని కోరారు. వెంకట్రామిరెడ్డికి ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయని రఘునందన్ రావు ప్రశ్నించారు. వెంకట్రామిరెడ్డి ఆస్తులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వెంకట్రామిరెడ్డి ఎంపీగా పోటీ చేయడానికి అనర్హుడని ఈ సందర్భంగా అన్నారు.

# ఈ నెల 13న ప్రజల్లోకి రానున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): ఈ నెల 13 నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజల్లోకి రానున్నారు. చేవెళ్ల బహిరంగ సభతో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రచారంలో బహిరంగ సభల కంటే బస్సు యాత్రలకే ప్రాధాన్యంమని భావించిన ఆయన చేవెళ్ల బహిరంగ సభలో ప్రచారం చేయనున్నారు. బస్సు యాత్రల ద్వారా కేసీఆర్ ప్రతి నియోజకవర్గంకు వెళ్లే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. బస్సు యాత్రల ద్వారా ప్రజలకు దగ్గర కావచ్చనే నిర్ణయంతోనే ప్రచారానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. బహిరంగ సభలు లేకుంటే ఖర్చులు తగ్గించుకునే అవకాశంతో కేసీఆర్ ముందుకు సాగుతున్నాట్లు పార్టీనేతలు తెలిపారు. పార్లమెంట్ పరిధిలోకి వచ్చే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం టచ్ చేయాలనే యోచనలో కేసీఆర్ వున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ నెల 13న చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శ్రేణులకు సెరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసిన అనుభవం ఉందని, తాను ఎంపీగా ఎన్నికైతే అన్ని వర్గాలకు అండగా ఉంటానన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఎన్నికల్లో నిలబడ్డానని, ప్రజలు గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తామని ప్రజాప్రతినిధులు, ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. ఆయన గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని, కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మద్దతు కూడగట్టాలని కోరారు. ఈ నెల 13న జరిగే కేసీఆర్ సభకు లక్షలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.


# రానున్న ఐదు రోజులపాటు ఉత్తర తెలంగాణలో మోస్తారు వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు రాష్ట్ర ప్రజలు. పగటిపూట ఎండ తీవ్రతకు రాత్రిపూట ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇక మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దంటూ కూడా హెచ్చరికలను జారీ చేసింది వాతావరణ శాఖ. ఈ నేపథ్యంలో ఐఎండి అధికారులు రాష్ట్రంలోని పలు జిల్లాలకు గుడ్ న్యూస్ అందించారు. రాష్ట్రంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. ఛత్తీస్గడ్ నుంచి నార్త్ తమిళనాడు వైపుగాఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో ఆయా జిల్లాల్లో తెలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడుతున్నాయి. దీంతో పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గాయి. రానున్న ఐదు రోజులపాటు ఉత్తర తెలంగాణలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు పడతాయి అని వాతావరణం శాఖ సూచించింది. ద్రోణి ప్రభావంతో అత్యధికంగా అసిఫాబాద్ జిల్లాలో 5.2మిల్లీమీటర్లు వర్షపాతం, కాగాజగిత్యాల జిల్లాలో 2.1మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయింది. ఏప్రిల్ మొదటి వారంలో నమోదవుతున్న గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గాయి. ఇక హైదరాబాద్‌తో సహా దక్షిణ తెలంగాణలో పొడివాతావరణం, వడగాలులు కొనసాగనున్నాయి. భద్రాచలం 41డిగ్రీలు, ఖమ్మం 41డిగ్రీల, హైదరాబాద్ 40.7 డిగ్రీలు, రాజేంద్రనగర్ 40 డిగ్రీలు, పటాన్ చెరువు 40.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి అని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలియజేసింది.

# ఏప్రిల్ 7కు రూ. 1177 కోట్ల జీరో టికెట్లు జారీచేసిన ఆర్టీసీ జారీ

*నాలుగు నెలల్లో మహిళలకు రూ.1177 కోట్లు ఆదా*



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 తీన్మార్ న్యూస్): మహాలక్ష్మి పథకింద మహిళలు నాలుగు నెలల్లో రూ.1177 కోట్లు ఆదా చేసినట్లుగా ప్రభుత్వం భావిస్తోంది. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తొలి రోజుల్లో రోజుకు సగటున 14 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. ఆ తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య రోజు రోజుకు పెరిగింది. ప్రస్తుతం సగటున రోజుకు 29.67 లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. సగటున డిసెంబర్ నెలలో 26.99 లక్షలు, జనవరిలో 28.10 లక్షలు, ఫిబ్రవరిలో 30.56 లక్షలు, మార్చిలో 31.42 లక్షల మంది మహిళలు ఫ్రీ టికెట్ పై జర్నీ చేశారు. ఏప్రిల్ 7వ తేదీ వరకు రూ. 1177 కోట్ల విలువైన జీరో టికెట్లను ఆర్టీసీ జారీ చేసింది. అంత మొత్తం మహిళా ప్రయాణికులు ఆదా చేసినట్లు లెక్క. హైదరాబాద్ లో సుమారు 6 లక్షల మంది మహిళలు రోజూ సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. గతంలో సిటీలో బస్సు పాస్ లు, బస్సు చార్జీలకు మహిళలకు ఒక్కొక్కరు రూ.1500 వరకు ఖర్చు చేసేవారు. మహాలక్ష్మి పథకం ద్వారా అంత మేరకు మహిళలు నిధులను ఆదా చేస్తున్నారు.

# లోక్‌సభ ఎన్నికలపై ఈసీ దృష్టి




**మొదటి పేజీ తరువాయి**

అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు సూచన చేసింది. 2019 ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 67.40శాతం ఓటింగ్ జరగగా, ఇంత కన్నా తక్కువ ఓటింగ్ శాతం నమోదు అయినా రాష్ట్రాలను వివరాలు అడిగింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో నాలుగు పార్లమెంట్ నియోజక వర్గలలో తక్కువగా పోలింగ్ నమోదు అయినట్టు గుర్తించింది ఈసీ. 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ ఓటింగ్ శాతం 44.84,సికింద్రాబాద్ ఓటింగ్ శాతం 46.50%, మల్కాజిగిరి 49.63%, చేవెళ్ల 53.25% ఓటింగ్ నమోదు అయింది.ముఖ్యంగా ఓటింగ్ పట్ల యువతలో ఉన్న అశ్రద్ధ, రోజువారి పని చూసుకుంటూ సంపాదన చేసే వారు, పోలింగ్ రోజున సెలవు ఇచ్చినప్పటికీ పనికి వెళ్లడం, ఒకే కుటుంబంలోని ఓటర్లను వేర్వేరు పోలింగ్ బూతులకు కేటాయించడం, అంతర్గత వలసలు, క్యూలో వెయిట్ చేయడం లాంటి కారణాలతో తక్కువ ఓటింగ్ కు కారణమని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు రాష్ట్ర ఎన్నికల కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది. అయితే ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృతంగా ప్రచారంతోపాటు, ఓటర్లను ముఖ్యంగా యువతను భాగస్వాములను చేసేలా ప్రత్యేక కార్యాచరణ రెడీ చేసుకోవాలని, తక్కువ శాతాలు నమోదు కావడానికి ఏదైనా నిర్దిష్ట సమస్య ఉంటే కమిషన్ దృష్టికి తీసుకురావాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. మన దేశంలో ప్రస్తుతం 18 ఏళ్లు వయస్సు ఉన్న యువతీయువకులు దాదాపు 5 కోట్ల మంది ఉన్నారు. వీరందరికీ ఓటర్‌గా నమోదు చేసుకునే వయసు వచ్చినప్పటికీ కేవలం రెండు కోట్ల మంది యువత మాత్రమే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్నారు. అంటే ఓటేసే వయసు వచ్చినప్పటికీ కేవలం 38 శాతం మంది మాత్రమే ఓటు హక్కు పొందారు. ఓటు అవకాశాన్ని మాత్రం యువత ఉ పయోగించుకోవడం లేదనేదీ తాజా లెక్కలు చెబుతున్నాయి.దేశంలో 18 ఏళ్ల యువత ఎక్కువగా ఓటర్లుగా నమోదైన రాష్ట్రాల్లో తెలంగాణనే మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో 18 ఏళ్ల వయసు వారు 12 లక్షల మంది ఉండగా దాదాపు 8 లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. తర్వాత జమ్మూ కాశ్మీర్ 62%, హిమాచల్ ప్రదేశ్ 60 శాతం,అతి తక్కువగా బీహార్‌లో ఓటు హక్కు వయసు వచ్చిన నమోదు చేసుకున్నది కేవలం 17 శాతం మంది మాత్రమే. బీహార్‌లో 54 లక్షల మంది ఉంటే కేవలం 9 లక్షల మంది మాత్రమే ఓటర్ జాబితాలో ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కేవలం 21 శాతం మంది నమోదు చేసుకున్నారు అని లెక్కలు చెబుతున్నాయి.

# డిసెంబర్ నుంచి ఆదాయం గణనీయంగా పెరుగుదల



**మొదటి పేజీ తరువాయి**

వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం పన్నుల వసూలు, జరిమానాలపై ప్రధానంగా దృష్టి సారించింది.ఇసుక, మద్యం, జీఎస్టీ తదితర ఆదాయ మార్గాలను పెంచే పనిని మొదలు పెట్టింది. వసూళ్లను కఠినతరం చేయాలని సంబంధిత శాఖలకు, అధికారులకు లక్ష్యాలను నిర్దేశించింది. దీంతో అధికారులు ముక్కుపిండి వసూలు చేస్తుండటంతో రాష్ట్ర ఖజానాకు రాబడి పెరిగినట్టు చెప్తున్నారు. గతంలో ప్రతి నెల రాష్ట్ర ఆదాయం సుమారు రూ.10వేల కోట్ల వరకు వచ్చేదని అధికారులు చెప్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కఠిన విధానాల ఫలితంగా డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సగటున 12 శాతం మేర ఆదాయం పెరిగినట్టు సమాచారం. మూడు నెలల్లోనే రాబడి రూ.34 వేల కోట్లు దాటిందని ఆర్థిక శాఖ వర్గాలు చెప్తున్నాయి. ఫిబ్రవరిలో రికార్డు స్థాయిలో ఏకంగా రూ.13వేల కోట్ల మార్కు దాటిందని అంటున్నారు. మార్చిలో కూడా ఇదే స్థాయిలో రాబడి ఉంటుందని చెప్తున్నారు.

**శాఖల వారీగా లక్ష్యాలు**

ప్రజలపై పన్ను భారం మోపకుండా ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకుంటామని, రాబడులను క్రమబద్ధీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో చెప్పారు. శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని వసూలుపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ట్రాన్స్‌పోర్ట్, మైన్స్ అండ్ మినరల్స్ తదితర శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. జీఎస్టీ పన్ను పరిధిలో ఉన్నవారిపై తనిఖీలకు మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్లను పెంచడమే కాకుండా విజిలెన్స్ నిఘా, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను మరింత కట్టుదిట్టం చేసింది. జీఎస్టీ అవకతవకలపై దాడులను ఉధృతం చేశారు. గతంలో కేటాయించిన అనేక మైనింగ్ లీజులను ప్రభుత్వం రద్దు చేసింది. అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. చిన్నా చితకా లోపాలను కూడా వదలకుండా ఇసుక లారీలకు భారీగా జరిమానాలు విధిస్తున్నారు. వీటిని వెంటనే చెల్లించకపోతే మైనింగ్‌కు అనుమతులు పునరుద్ధరించేదిలేదని స్పష్టం చేస్తున్నారు. ఇసుక రవాణా వాహనాలకు జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి కఠిన చర్యల నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో దళారులు బ్లాక్‌మార్కెట్‌లో ఇసుకను రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా దిగుమతి అవుతున్న నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డీపీఎల్) పై కొరడా ఝులిపిస్తున్నారు. ప్రతి డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు లిక్కర్‌ను డెలివరీ చేసే వాహనాలకు జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. లిక్కర్ సరఫరా వాహనాల వేబిల్స్‌ను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఫలితంగా ఆదాయం గణనీయంగా పెరిగినట్టు ఆర్థిక శాఖ వర్గాలు చెప్తున్నాయి.

# రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలోని గెస్ట్ హౌజ్‌లో ఫోన్ టాప్పింగ్ పై సోదాలు

**గెస్ట్‌హౌజ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావుకు చెందిందంటూ ప్రచారం**

**ఇదే ఫోన్ టాప్పింగ్ డెన్‌గా భావిస్తోన్న దర్యాప్తు బృందం**

**ఫోన్ టాప్పింగ్ పై స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రావు**



హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో పోలీసులు దూకుడు పెంచారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలోని ఓ గెస్ట్ హౌజ్‌లో సోమవారం ఉదయం సోదాలు జరిపారు. అయితే ఆ గెస్ట్‌హౌజ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావుకు చెందిందనే ప్రచారం జరిగింది. మరోవైపు ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి దీనినే ప్రణీత్ రావు బృందం డెన్‌గా మార్చుకుని ఉంటుందని దర్యాప్తు బృందం భావిస్తోంది. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో ఈ గెస్ట్ హౌజ్‌నే ప్రణీత్ రావు బృందం వినియోగించుకున్నారు. రేవంత్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండడంతోనే తమ పని ఇక్కడి నుంచే సులువు అవుతుందని ఆ టీం భావించింది. ఈ గెస్ట్ హౌజ్ నుంచే అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ మేరకు నిందితులు వెల్లడించిన సమాచారం మేరకే ఇప్పుడు పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ ఆపరేషన్‌కు పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ కంటే ఈ గెస్ట్ హౌజ్ మేలని ప్రణీత్ రావు బృందం భావించింది. ప్రతిపక్ష నాయకుల ఫోన్ల ట్యాపింగ్ అంతా ఇక్కడే మీటింగ్ పెట్టి నిర్వహించినట్లు నిందితులు దర్యాప్తులో వెల్లడించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో గెస్ట్ హౌజ్‌లో ఫోన్ ట్యాపింగ్ సంబంధిత ఆధారాలన్నింటిని భుజంగరావు ముందే మాయం చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. వ్యవహారంలో ఎమ్మెల్సీ నవీన్ రావును సైతం రేపో, మాపో దర్యాప్తు పిలిచి విచారణ జరపొచ్చని, నవీన్ రావుతో పాటు మరో ఎమ్మెల్సీకి కూడా నోటీసులు జారీ కావొచ్చనే ప్రచారం నడిచింది. ఎమ్మెల్సీ నవీన్ రావు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు. తెలంగాణ ఉద్యమం సమయం నుంచి కేసీఆర్ వెంట నడు-స్తున్నాడు. గతంలో ఎన్నికల్లో పోటీ చేయాలని భావించిన నవీన్‌కు నిరాశే ఎదురైంది. అయితే కేసీఆర్ మాత్రం ఆయన్ని ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీని చేశారు.

**ఫోన్ టాప్పింగ్ పై స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రావు**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తన పేరు, తన గెస్ట్ హౌజ్ ప్రస్తావన రావడంతో ఎమ్మెల్సీ నవీన్ రావు స్పందించారు. ఆ ప్రచారమంతా అవాస్తవమని చెబుతున్నారాయన. నాకు ఫోన్ ట్యాపింగ్ తో ఏలాంటి సంబంధం లేదు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు నా గెస్ట్ హౌస్‌ను ఈ వ్యవహారంలోకి లాగారు. నా గెస్ట్ హౌజ్‌లో ఎలాంటి తనిఖీలు జరగలేదు. కుట్ర పూరితంగానే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి ప్రచారాలు చేస్తున్న వాళ్లపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటా అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఉగాది పచ్చడి సాంప్రదాయమైనా.. సైన్స్ చెప్పే నిజాలు..?

**ఆరు రుచులతో చేసే ఈ పచ్చడితో ఆరోగ్య ప్రయోజనాలెన్నో**

**ఆరు పదార్థాలు ఆరు భావోద్వేగాలకు సూచిక**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్)
తెలుగు సంవత్సరాది పండుగ ఉగాది పండుగ గురించి అందరికీ తెలుసు ఈ పండుగ పేరు చెప్పగానే అందరికీ నోరూరించే ఉగాది పచ్చడి కళ్ళ ముందు కనిపిస్తుంది. రుచులతో చేసే ఈ పచ్చడితో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. అయితే పచ్చడిని చేసుకొని తింటారు కానీ పచ్చడిని ఎందుకు చేసుకోవాలో చాలా మందికి తెలియదు. ఈ పచ్చడిని ఎందుకు చేసుకుంటారో వివరంగా తెలుసుకుందాం. చైత్రమాసం ప్రారంభమైన రోజున ఉగాది జరుపుకుంటారు. ఈ ఏడాది ఉగాది ఏప్రిల్ 9 మంగళవారం రోజున వచ్చింది. ఉగాది పచ్చడి ఆరు రుచులను కలియిక సుఖ దుఃఖాలను, సంతోషాలను సమానంగా స్వీకరించాలని తెలియజెప్పడమే ఈ ఉగాది పచ్చడి ఆంతర్యం. ఇందులో ఉపయోగించే ఆరు పదార్థాలు ఆరు భావోద్వేగాలని సూచిస్తాయి. జీవితం అంటే అన్ని ఉండాలని సూచికగా ఈ పచ్చడిని చేస్తారు. అంతేకాదండోయ్ ఈ పచ్చడి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పచ్చి మామిడి ముక్కలు, చింతపండు రసం, కొద్దిగా బెల్లం, వేప పువ్వు, కారం, ఉప్పు వేసి ఉగాది పచ్చడి తయారుచేస్తారు. ఇందులో వేసే బెల్లం శరీరంలో రక్త కణాలను పెంపొందించడానికి, రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వేప పువ్వు పొట్టలోని క్రిములను నాశనం చేసే గుణం ఉంటుంది. అలాగే రక్త శుద్ధికి, దయాబెటిస్ కంట్రోల్‌కు కూడా వేప మంచిది యాంటిబయాటిక్ గా పనిచేస్తుంది. మామిడి కాయ. వగరు కోసం మామిడికాయను వేస్తారు. జీర్ణ వ్యవస్థను, చర్మాన్ని, కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కారం ఇమ్యూనిటీ బూస్టర్‌గా పనిచేస్తుంది. అలాగే మిరపలో ఉండే క్యాప్సైచిన్ అనే పదార్థం నొప్పులను తగ్గించడంలో సాయపడుతుంది. అలాగే జలుబు,దగ్గు వంటీ సమస్యలను పూర్తిగా తగ్గిస్తుంది. చింతపండు పులుపు కోసం చింతపండును పులుపు కోసం వాడుతారు. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని నివారిస్తుంది. ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. చర్మ రక్షణకు కూడా చింతపండు మేలు చేస్తుంది.ఉప్పు. శరీరంలోని లవనాలను బ్యాలెన్స్ చెయ్యడంలో సహాయ పడుతుంది. సమ్మర్ లో వేడి వల్ల వచ్చే నీరసాన్ని తగ్గిస్తుంది అందుకే ఉగాది పచ్చడిని అస్సలు మిస్ కాకండి.

# ప్రధాని నరేంద్ర మోదీపై ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): తమ పార్టీ మేనిఫెస్టోను ముస్లిం లీగ్‌తో పోల్చినందుకు ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ సోమవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో న్యాయ్ పత్ర్ ను ప్రధాని నరేంద్ర మోదీ ముస్లిం లీగ్ తో పోల్చడంపై కాంగ్రెస్ హైకమాండ్ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఏప్రిల్ 6న రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ప్రతి పేజీ భారతదేశాన్ని ముక్కలు చేసే ప్రయత్నాన్ని తలపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ నేతల బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిందని, ఆరు ఫిర్యాదులు చేశామని అందులో రెండు ఫిర్యాదులు ప్రధాని మోదీపై ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత జైరాం రమేశ్ అన్నారు. ఎన్నికల సంఘం తాను స్వతంత్ర సంస్థనని చాటుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. అన్ని పార్టీలు సమానమే అని చాటి చెప్పాల్సిన తరుణం ఇదేనని, ఈసీ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించి, ఈ అంశంలో చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నామన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# అరుదైన విలక్షణ నేత

ఎటువంటి కుటుంబపరమైన పూర్వరంగం లేకుండా కేవలం తన నిబద్ధత కారణంగా ఎటువంటి ప్రయత్నం చేయకుండానే అత్యున్నత పదవులు అధిష్టించి దేశాభివృద్ధి దిశనే మార్చివేసిన యోధుడిగా చరిత్రలో నిలిచిపోగల అరుదైన విలక్షణ నేత డా. మన్మోహన్ సింగ్. రాజ్యసభ సభ్యునిగా 33 సంవత్సరాల అనుబంధం గత వారమే ముగించుకున్న ఆయన ఎదగడం ఒక విచిత్రమే అని చెప్పాలి. 'మౌనముని'గా, ఆయన ప్రభుత్వంలో అసలైన అధికార కేంద్రం సోనియా గాంధీ అని విధంగా మీడియా దృష్టిలో అవహేళనకు గురైన ఆయన 'నా పట్ల మీడియా కన్నా చరిత్ర ఎంతో కనికరం చూపింది' అంటూ తన గురించి ఎక్కువగా అపోహలు ప్రచారంలో ఉన్నాయని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. 'ప్రధాన మంత్రిగా నేను సిగ్గుపడే పని ఏదీ చేయలేదు' అని ఎంతో ఆత్మవిశ్వాసంతో గత ఏడాది ఓ ప్రముఖ పాత్రికేయురాలు నీరజ చౌదరితో చెప్పగలడం దృఢమైన ఆయన వైఖరికి నిదర్శనం అని చెప్పవచ్చు. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పశ్చిమ పంజాబ్‌లో బాగా వెనుకబడిన 'గా' అనే ఊరిలో జన్మించారు. ఉర్దూ పాఠశాలలో చదివేందుకు మైళ్ళ దూరం నడిచి వెళ్లేవారు. చదువుకునేందుకు విద్యుత్ లేక చమురు దీపాలతోనే చదువుకున్నారు. పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలతో చదువుకున్నారు. అయితే, మన దేశంలో ప్రధాన మంత్రి పదవి చేపట్టిన వారిలో ఆయనకున్నంత పరిపాలనానుభవం మరెవ్వరికీ లేదని చెప్పాలి. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారునిగా, రిజర్వు బ్యాంకు బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక కార్యదర్శిగా, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునిగా, యుజిసి చైర్మన్‌గా%ొా% ఈ విధమైన అనుభవం గల రాజకీయనేతలు ఎవ్వరూ లేరు. పైగా, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలలో కూడా పని చేశారు. నిటారుగా నిలబడి కూలిపోయే చెట్టులా కాకుండా తుఫాను వచ్చినప్పుడు వంగిపోయే గడ్డితో ఆయనను పోల్చవచ్చు.

ఆయన ప్రధానిగా పదేళ్ల పాటు నిలదొక్కుకోవడానికి అది కూడా ఒక కారణం అని చెప్పవచ్చు. ప్రధానిగా ఒకవైపు సోనియా గాంధీకి తగు మర్యాద ఇస్తుండటమే కాకుండా, ఇప్పటి వరకు తాను 'సర్' అని పిలుస్తున్న ప్రణబ్ ముఖర్జీ వంటి సీనియర్ నేత మంత్రివర్గంలో కీలకంగా ఉండటం ఆయనకు ఇబ్బందికర అంశమే. అయితే, అలా పిలవద్దని స్వయంగా ప్రణబ్ కోరడంతో విరమించుకున్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అప్పులు పుట్టక, రోజులు గడవడం కూడా కష్టంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలబెట్టే విధంగా చేయడానికి ఆయనను ప్రధాన కారకుడిగా చరిత్ర చెబుతుంది. ఈ ప్రయాణం లో పివి నరసింహారావు సైతం ఆయనకు కొండంత అండగా ఉంటూ కీలక భూమిక వహించారు. అయితే విచిత్రం ఏమిటంటే వీరిద్దరూ పదవులలోకి రాకముందు ఎప్పుడూ ఆర్థిక సంస్కరణల పట్ల విశ్వాసం ప్రకటించ లేదు. వాస్తవానికి రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే అటువంటి ఆలోచనలు చేశారు. అయితే అప్పటికే ఎన్నికలు సమీపించడంతో అమలు వాయిదా వేశారు. రాజీవ్ గాంధీ హత్యకారణంగా అనుకోకుండా ప్రధాని పదవి చేపట్టిన పివికి దివాళా స్థితిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను దారిలోకి తెచ్చుకోవడం పెద్ద సవాల్‌గా మారింది. అందుకు ఓ ఆర్థిక నిపుణుడిని మంత్రిగా తీసుకోవాలని ప్రయత్నించారు. ఈ సందర్భంగా ముందు రోజు సాయంత్రం యుజిసి చైర్మన్‌గా ఉన్న మన్మోహన్ సింగ్ పేరును ఆయనకు సూచించారు. వెంటనే ఫోన్ చేసి మంత్రిగా ఆహ్వానించారు. ఈ లోగానే ఆర్థిక రంగంలో తేవలసిన మార్పులు గురించి ఓ జాబితా సిద్ధం చేసుకున్నారు. ఆర్థిక సంస్కరణలకు కాంగ్రెస్ మంత్రుల నుండే తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దానితో ఒకటి రెండు సార్లు మంత్రి పదవికి రాజీనామాకు సిద్ధపడ్డారు. అప్పుడు పివి పిలిచి 'నన్ను తిట్టలేక నిన్ను తిడుతున్నారు. మన పని మనం చేసుకుపోదాం' అంటూ నచ్చచెప్పారు. ప్రధాన మంత్రి పదవి కూడా అనూహ్యంగా లభించింది. 'ప్రమాదవశాత్తు ప్రధాని' అంటూ ఆయనవద్ద మీడియా సలహాదారునిగా పని చేసిన వ్యక్తే అవహేళన చేశారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సోనియాగాంధీని తమ నాయకురాలిగా, అంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నుకున్నారు. అయితే అందుకు సాంకేతిక అంశాలు అడ్డురావచ్చనే ప్రచారం జరగడంతో, ఆమె మన్మోహన్‌ను ఆ పదవికి ఎంచుకొని అందరినీ ఆశ్చర్య పరచారు. ప్రధాని అంటేనే రాజకీయ నేత అని అర్థం. కానీ ఇక్కడ ప్రభుత్వరాజకీయ వ్యవహారాలు సోనియా చూసుకొనే విధంగా, పాలనా వ్యవహారాలు మన్మోహన్ చూసుకొనే విధంగా ఓ అనధికార అవగాహనకు వచ్చారు. అప్పచెప్పిన పనిని నిబద్ధతతో చేస్తుడే ఆయన ధోరణి నచ్చే సోనియా ఆయనను ప్రధాని పదవికి ఎంపిక చేసారని చెప్పవచ్చు. 1998లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టిన సోనియా గాంధీ ఆయన నిబద్ధత పట్ల ఆకర్షితులై రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఆయనను నియమించారు. ముఖ్యంగా సెప్టెంబర్ 2023లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఓ ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ మీడియా సమావేశంలోకి చొరబడి చించివేయడం ప్రధానిగా ఆయనకు అత్యంత అవమానకరమైన క్షణాలని చెప్పవచ్చు. అందుకనే ఆయనను 'బలహీనుడైన' ప్రధానిగా ఇప్పటికీ చాలా మంది అభివర్ణిస్తున్నారు. అయితే అవసరమైనప్పుడు ఆయన తన రాజకీయ విజ్ఞతను, దృఢమైన పట్టుదలను ప్రదర్శించడం, రాజీనామాకు సైతం వెనుకాడకపోవడం మరచిపోలేము. ఈ సందర్భంగా భారత్ అమెరికా అణు ఒప్పందం సందర్భంగా ఆయన తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. ఈ ఒప్పందంపై యుపిఎ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న వామపక్షాలు వ్యతిరేకత తెలపడంతో సోనియా గాంధీ కూడా మొదట్లో వ్యతిరేకించారు. ప్రభుత్వం పడిపోతుందని ఆమె భయపడ్డారు. ఈ విషయమై వామపక్షాలతో బిజెపి కూడా చేతులు కలిపింది. అయితే, ఈ ఒప్పందం కాదంటే ప్రధాని పదవికి రాజీనామా చేస్తానని మన్మోహన్ చెప్పడంతో సోనియాకు ఒప్పుకొనక తప్పలేదు. అదే సమయంలో వామపక్షాలకు వ్యతిరేకంగా సమాజవాది పార్టీ నేతలను సంప్రదించి, వారి మద్దతును కూడదీసుకోవడంలో మన్మోహన్ చాణక్య నీతి ప్రదర్శించారు. దానితో సోనియా రాజకీయ సలహాదారుడు అహ్మద్ పటేల్ అసహనం వ్యక్తం చేశారు. 'ఎవ్వరీ డాక్టర్ కాంగ్రెస్ మిత్రపక్షాలను ఎంచుకొనే పని కూడా తన భుజాలపై వేసుకుంటు న్నాడు' అంటూ ఓ విధమైన ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న మరో ఎంపీపీ స్థానం

**- రామన్నపేట ఎంపీపీ గా పూస భాలమణి ఎన్నిక**
**- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కోరం సభ్యులు**
**- అనంతరం జేపీ గార్డెన్ లో అభినందన సభ**
**- హాజరైన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం**




ఎంపీపీ గా బాధ్యతలు స్వీకరిస్తూ

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి మరో ఎంపీపీ స్థానం చేరింది. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని రామన్నపేట మండల ఎంపీపీ పై పలు ఆరోపణలు చేస్తూ సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టగా, అప్పటి ఎంపీపీ కోర్టును ఆశ్రయించారు. కొద్ది రోజుల పాటు స్టే ఇచ్చిన కోర్టు తర్వాత కేసును కొట్టివేసింది. అనంతరం లాంఛనంగా జరిగే అవిశ్వాసానికి ముందే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ కి ఇంఛార్జి బాధ్యతలు




అప్పగించారు. అనంతరం అధికారికంగా సోమవారం నాడు కోరం సభ్యులచే నూతన ఎంపీపీ స్థానం కి ఎన్నిక జరగగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పూస భాలమణి ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పట్టణం నుండి ర్యాలీగా జేపీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభకి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం హాజరై నూతన ఎంపీపీ కి సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఎంపీపీకి అభి తెలుపుతూ వారికి అన్ని రకాలుగా సహకారం అందజేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ లీడర్లు పార్లమెంట్ ఎన్నికల ముందు పారిపోయారని,



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ శక్తి చాలా గొప్పదని కొనియాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ అధిష్టానం ప్రకటించింది కాబట్టి వారిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్న అని, అర్ధరాత్రి అయిన తలుపు తట్టితే నావంతు గా నేను చేసే పని చేస్తానని, నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతిపక్షాలు కనిపించవని అన్నారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, బత్తుల కృష్ణ గౌడ్, ఎండీ అక్రమ్, వివిధ గ్రామాల ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



రాజాపేట, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో ఇటీవలే మరణించిన సామల దత్తు కుటుంబానికి గౌటే ఫౌండేషన్ నిర్వాహకులు గౌటే పద్మ లక్ష్మణ్ దంపతులు 50 కేజీల బియ్యం సోమవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి సురేందర్, అంకతి చంద్రమౌళి, సున్నం బట్టి రాజు, వరిమడ్ల కనకయ్య,దోమల శ్రీశైలం, దోమల పాండు, వరిముడ్ల కనకేష్, ఎర్రబాబు, దోమల ఆంజనేయులు, గౌట కృష్ణ, మామిడి రాజు, పూస రాజు, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం....

స్వాగతం స్వాగతం
నవ యుగానికి స్వాగతం
యువ శకానికి స్వాగతం
నవ నవోన్నత వత్సరం
శ్రీ 'క్రోధి' కిదె నా స్వాగతం స్వాగతం
మనుజులను రక్షింప నెంచగ
దనుజులను శిక్షింప బూని
మానవత్వం మహిని పెంచగ
దానవత్వం మదమడంచగ
వసుధపై ఉదయించనున్న
'క్రోధి' కిదె నా స్వాగతం క్రోధి
దేశమంటే మట్టి కాదని
దేశమంటే మనుషులంటూ
ఎన్నడో గురజాడ చెప్పగ
మరిచిపోయిన మందమతులకు
బుద్ధి చెప్పగ భువికి రమ్మని
'క్రోధి' కిదె నా స్వాగతం ?స్వాగతం?
ఆడబిడ్డల జీవితాలతొ
ఆడుకొను ఆంబోతులందరి
పీక నులిమి పీచమడచీ
అవనినేలే ఆదిశక్తిగ
అవతరించి ఆదుకొనుటకు
'క్రోధి' కిదె నా స్వాగతం స్వాగతం
ప్రజాస్వామ్యపు విలువలన్నీ
మచ్చుకు లేకుండ జేసి
స్వార్థ చింతన స్వప్రయోజన
మార్గమే తమ ధ్యేయమనెడి
అక్రమార్కులనణచి వేయగ
'క్రోధి' కిదె నా స్వాగతం ?స్వాగతం?
క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల
సందర్భంగా....



బండిరాజుల శంకర్
(కవి&శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానా చార్యులు )

# పగడాల శ్రీశైలం ని సన్మానించిన రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్

**- ప్రత్యేక అభినందనలు తెలియజేసిన అధ్యక్షులు కొండల్ రెడ్డి**
**- ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): బిజెవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా నియమితులైన పగడాల శ్రీశైలం ని సోమవారం రోజు రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ,ఎగ్జిక్యూటివ్ టీం, న్యాయవాదులు, బిజెపి లీగల్ టీం శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం మరో కన్వీనర్ వెంకట్ గౌడ్ ని కూడా సన్మానించారు. న్యాయ పరమైన సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పామ్ రాజేందర్ రెడ్డి, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ అశోక్ అందెకర్, జాయింట్ సెక్రటరీ రాధాకృష్ణ, మహిళా ప్రతినిధి మీనాక్షి,



కోశాధికారి కేరిత్ కుమారి,లైబ్రరీ సెక్రటరీ రాములు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ప్రవీణ్ కుమార్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు,న్యాయవాది జరుపుల విజయ్ నాయకులు, బిజెపి లీగల్ టీం దర్శన్ గద్వాల నర్సింగ్, శ్రీకాంత్ పోరెడ్డి, చుంచు బాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నరేష్, నగేష్, కిరణ్ జిల్లా కోర్ట్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**- అల్వాల్ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి**



వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): ఉగాది పండుగ సందర్భంగా పెద్దమందడి మండల ప్రజలకు, అల్వాల్ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. పెద్దమందడి మండల అల్వాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఉగాదిలో ఉగ అంటే నక్షత్ర గమనం నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైన దినమే ఉగాది.

యుగం అనగా ద్వయం లేదా జంట అని అర్థం ఉత్తరాయణ దక్షిణాయన ద్వయ సంయుతం యుగం కాగా ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శతాబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది. ఉగాది తెలుగువారి పండుగ తెలుగు సంవత్సరం ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఉగాది పండుగను తెలుగువారు ఒకరే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక వాళ్లు కూడా జరుపుకుంటారు.

ఉగాది రోజున ఉగాది పచ్చడికీ చాలా విశిష్టత ఉంది. ఉగాది పచ్చడిలో వేప పువ్వు, మామిడికాయల మొక్కలు, బెల్లం, ఉప్పు, చింతపండు, మిరియాలు తో చాలా రుచిగా తయారుచేస్తారు. ఉగాది పచ్చడిలో రుచులు తీపి, కారం, చేదు, ఒగరు, పులుపు ఇవి జీవితంలో సుఖసంతోషాలు కష్టదుఖాలు అరుదుగా వస్తాయని సూచిస్తాయి అని కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి అన్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా పని చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి ప్రత్యేక అధికారులు యాక్షన్ సిద్దం చేసుకోవాలని సూచనలు**

ములుగు, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా యుద్ధ ప్రాతిపదికన పని చేయాలని, రాబోయే 2 నెలల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని నీటి సరఫరా పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి అన్నారు. సోమవారం ములుగు కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నీటి సరఫరా పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, మండల ప్రత్యేక అధికారులతో జిల్లాలలో త్రాగునీరు సరఫరాపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్. మహేందర్ జి లతో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీ మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి వినియోగం పెరిగి త్రాగునీటి వనరులు తగ్గిపోతాయని, ఇలాంటి సమయంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు తాగునీరు అందించడంలో క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులు గ్రామాలలో ఉండే నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని, స్థానిక నీటి వనరుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో తాగునీటి సరఫరాను ప్రణాళికాబద్ధంగా పంపిణీ చేయాలని తెలిపారు. గ్రామాలలో తాగునీటి సమస్యలను గుర్తించి వెంటనే



పరిష్కరించాలని హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్ పనితీరును నిరంతరం అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా చూడాన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు 24 గంటల లోపల నీటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియమితులైన మండల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆయా మండలాలు, గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి చివరి ఇంటి వరకు తాగునీరు చేరే విధంగా చూడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీరు అందించడం కోసం యాక్షన్ ప్లాన్ సిద్దం చేశామని, మూడు ఇంటెక్ వెల్స్ ద్వారా జిల్లాలో అన్ని గ్రామాలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో నీటి వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని గ్రామాలలో ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ త్రాగునీటి సమస్యలు, నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లేశం, డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్, డి ఎం హెచ్ వో అలెం అప్పయ్య , ఎస్సీ డెవలప్మెంట్ అధికారి తుల రవి, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

**– కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఎస్ఐ ప్రకాష్**

రాజాపేట, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద సోమవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎస్ఐ ప్రకాష్ ప్రారంభించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 400 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి రాజా, ఇమ్మడి శ్రీనివాసులు, పారుపల్లి సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, బెజుగం సత్యనారాయణ, మార్థ సంతోష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్ర శేఖర్, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, పుల్లూరు శ్రీను, బుడమ సత్య నారాయణ, బెజగం నాగభూషణం, ఇమ్మడి నర్సిములు, నిశాంత్,



రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణం ల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉ పేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, అల్వాల గ్రామానికి చెందిన పలువురు ప్రమాదాలలో గాయపడి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదివారం రాత్రి గ్రామంలోని బాదిత కుటుంబాలను పరామర్శించి నేనున్నాననే భరోసా కల్పించారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి వెంకటయ్య కుమారుడు కురుమూర్తి రోడ్డు రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో కాలు విరిగిపోయింది. వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను సమకూరుస్తారని వారికి భరోసా కల్పించారు. గ్రామానికి చెందిన వెంకటమ్మ బస్సు దిగుతూ జారిపడి ప్రమాదానికి గురైంది. బాధితురాలికి ఆపరేషన్ చేయించారు. ఈ క్రమంలో ఆదివారం గ్రామానికి వెళ్ళిన ఎమ్మెల్యే బాదిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. కాలు బాగా అయ్యేంతవరకు విశ్రాంతి తీసుకోవాలని వెంకటమ్మకు ఆయన సూచించారు. వెన్నెముక సంబంధిత ఇబ్బందితో శస్త్ర చికిత్స చేయించుకున్న గ్రామ హరిజన నరసింహ కుటుంబాన్ని



సైతం ఎమ్మెల్యే పరమార్శించి ఎలాంటి ఇబ్బంది లేదని ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైన తనను సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ సునీత, గ్రామ నాయకులు సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గొల్ల భీమన్న, కృష్ణ యాదవ్, రాజ వర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, జానకిరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స.హ చట్టాన్ని విస్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హన్మకొండ, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరితే ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ, రామనగర్, సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం 2005, కొంతమంది దుర్వినియోగ పరుస్తున్నారని, సమాచారం అడిగితే 30 రోజులలో సమాచారం ఇవ్వకుండా నెలలు తరబడి కాలయాపన చేస్తూ, పెట్టిన దరఖాస్తులు పరిశీలన చేయకుండా, దాన్ని పట్టించుకోవడంలేదని, ఏదైనా సమాచారం కోసం ప్రతి పౌరుడు సమాచారం అడిగితే ఇవ్వాలని చట్టం చెబుతున్న, కొన్ని ప్రభుత్వ శాఖలు అవేమీ పట్టించుకోవడంలేదని, హనుమకొండలో మున్సిపాలిటీ, విద్యా ,వైద్యం, ఉపాధి, ఎక్సైజ్ లాంటి శాఖల్లో సంబంధించిన సమాచారం కోసం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు పెడితే వాటికి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు





తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కమిషనర్ ను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి లు యం.సురేష్ ఓ.చిరంజీవి, వి. సుమన్, నాయకులు హర్ష, మౌనిక, కర్ణాకర్, అనిల్, సతీష్ అశోక్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో

## బూరుగుపల్లిలో రేషన్ షాపు ఏర్పాటు

**– సరుకులు తీసుకుంటున్న గ్రామస్తులు**

రాజాపేట, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, బూరుగుపల్లి గ్రామంలో ప్రజలకు రేషన్ షాప్ ద్వారా నిత్యావసరాల సరుకుల పంపిణీ సోమవారం నుంచి నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పారుపల్లి నుండి రేషన్ షాప్ ద్వారా ఇత్యావసర సరుకులు తెచ్చుకుంటున్న బూరుగుపల్లి గ్రామస్తుల సౌలభ్యం కోసం బూరుగుపల్లి గ్రామంలోనే సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీంతో బూర్గుపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు గ్రామ ప్రజల పక్షాన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.




# దినసరి కార్మికులకు అడ్డా త్రాగునీటి వసతి కల్పించాలని జిల్లా కార్మికశాఖ అధికారికి వినతిపత్రం

**– అందజేసిన కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్**

వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): సోమవారం వనపర్తి జిల్లా కార్మిక కార్యాలయ అధికారి వేణుగోపాల్ కి వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ అంబేద్కర్ చౌక్ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ముందు రోజు వందల సంఖ్యలో దినసరి కార్మికులు, మహిళలు, వృద్దులు ఉపాధి కోసం రోడ్ల పై మండు టెండలో ఇబ్బందు లకు గురవుతున్నారు. కార్మికులకు అడ్డా లను మరియు త్రాగునీటి వసతి, లేబర్ కార్డు సౌకర్యం అందజేయాలని వినతిపత్రం అందజేశారు.

దీనికి సానుకూలంగా కార్మికశాఖ అధికారి స్పందించారు. త్వరలో



నీటివసతి ఏర్పాట్లు చేస్తాం కార్మిక అడ్డా గురించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు కి గురుకుల టిజిటి ఉద్యోగం ఎంపిక పట్ల హర్షం

**– బీవీకే పూర్వ విద్యార్థి తోట కృష్ణారావుకు ఘన సన్మానం**

**– అభినందించిన ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు**

**– బివికే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు బివికే పూర్వ విద్యార్థి తోట కృష్ణారావుకు గురుకుల టిజిటి ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా ఎంపికైన సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ బి వి కే ఆధ్వర్యంలో అభినందన సభ ఎస్ఎఫ్ఐ జిల్లా



కార్యదర్శి టి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు బివికే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతిలు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్న స్థాయికి తీసుకొచ్చినటువంటి విద్యా కేంద్రం బి వి కే అని అలాగే అధ్యయనం పోరాటం అనే నినాదంతో విద్యా రంగంలో వచ్చే సమస్యలను పరిష్కరించడంతో పాటు తన వ్యక్తిగత జీవితాన్ని కూడా పెంపొందించు కునే దానికోసం కష్టపడి గురుకుల ఉద్యోగం సాధించిన కృష్ణారావును అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవీకే బృందం రామారావు, అఫ్జల్, శ్రీమన్నారాయణ, నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షు లు సాయి శేష, ప్రజా సంఘాల నాయకులు బషీర్, తాతా భాస్కరరావు, మాదినేని రమేష్, వాసిరెడ్డి వరప్రసాద్,వరుణ్ వెంకటేష్,తిరుమల,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భీమా పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**

వరంగల్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): సోమవారం వరంగల్ జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడుని మెపా ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యకారులకు ప్రమాద బీమా విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని డాక్యుమెంట్స్ సమర్పించే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చనిపోయినప్పుడు ఫోటోలు కావాలని అడగడం, డ్రైవింగ్ లైసెన్స్ కావాలని అడగడం, వ్యక్తి చనిపోయినట్లు పేపర్ ప్రకటన కావాలని అడగడం సరికాదని ఈ డాక్యుమెంట్స్ తప్పనిసరి అని పెట్టడంతో అవి రిజెక్ట్ కావడం జరుగుతుందని ఈ నియమాలను సరిచేయాలని అలాగే సహజంగా మరణించిన ముదిరాజ్ మత్స్యకారులకు కూడా ప్రమాద బీమా వర్తింపచేయాలని కోరడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో ఏమైనా పెండింగ్ ఫైల్స్ ఉంటే క్లియర్



చేసి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, పౌడాల రాణా ప్రతాప్, సదానంద ముదిరాజ్ రాజు ముదిరాజులు పాల్గొన్నారు.

# జెండాలు వేరైనా మన ఎజెండా ఒక్కటే

**– ముగ్గురు MP అభ్యర్థులను గెలిపించుకోవాలి**

**– ముదిరాజ్ ఐక్యతను నిరూపిద్దాం**

**– తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు.డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్**

హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పోలం కృపాసాగర్ ఆధ్వర్యంలో బోడుప్పల్ లో జరిగినది. ఈ యొక్క రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన బండా ప్రకాష్ ముదిరాజ్ పలు తీర్మానాలను ఆమోదించిన అనంతరం వారు మాట్లాడుతూ 3పార్టీలలో ఎంపీ అభ్యర్థులుగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని, నీలం మధు ముదిరాజ్ ని, ఈటెల రాజేందర్ ముదిరాజ్ ని గెలిపించుకోవాలని జాతి బిడ్డలను కోరుతున్నాని అందరూ కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ





యావత్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ బంధువుల సహకారంతో ఆశీస్సులతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో కార్యక్రమాలను రూపొందించుకుంటూ జాతి ప్రయోజనాలకోసం పేద ప్రజల ఆర్థిక పతిపుష్టి కోసం చేస్తూ ముందుకు సాగుతుందని ఇక ముందుకూడా మరింత వేగంగా సేవకార్యక్రమాల ప్రణాళిక తో సిద్ధంగా ఉందని, తెలంగాణ ముదిరాజ్ ఆత్మ గౌరవ బావుటా ఎగిరేసే విధంగా, ఎంతో మందికి విద్యా నైపుణ్యత శిక్షణ కేంద్రంగా కోకాపేట ముదిరాజ్ భవన్ నిర్మాణం జరుగుతుందని ఇప్పటికే ప్రతీ జిల్లా కేంద్రాలలో భవనాల నిర్మాణానికి కొన్ని చోట్ల స్థల సేకరణ అలాగే కొన్ని చోట్ల భవన నిర్మాణాల దశలో ఉన్నాయని అలాగే మరెన్నో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో సభ్యత్వాలు ఇప్పించడం జరిగింది అది కొనసాగుతూనే ఉంటుందని అలాగే ముదిరాజుల హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిత్యం పనిచేస్తుందని,ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సర్వర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్**

ములుగు, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):: రామచంద్రపురంలో కమ్యూనిస్టు నేత సర్వర్ స్మారక స్థూపం వద్ద కుటుంబ సభ్యులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. పేదరిక నిర్మూలన, సమానత్వం కోసం ఉద్యమించి ప్రాణ త్యాగం చేసిన ఎంసీపీఐ (యూ) నేత కామ్రేడ్ ఎండి. సర్వర్ ఆశయాలతో పాటు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్ అన్నారు. పీడిత ప్రజల అభ్యున్నతికై పోరాడిన ఉద్యమనేత కామ్రేడ్ ఎండి సర్వర్ 37వ వర్ధంతి సందర్భంగా సోమవారం రామచంద్రపురం గ్రామంలో





ఆయన స్మారక స్థూపం వద్ద కుటుంబ సభ్యులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ & ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు కలిసి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. తదుపరి సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ములుగు ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యుడు మామిడిపెల్లి రమేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ ప్రజల కోసం త్యాగధనుడు ఎండి సర్వర్ చేసిన సేవలు మరువలేనివని, పేదరిక నిర్మూలనకు కోసం నిరంతరం ఉద్యమించిన సర్వర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరీయులుగా నిలిచారని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మరియు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, బేతి రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సెవెన్ హార్ట్స్ ఎన్జీవో అధ్వర్యంలో టీ షర్ట్ ల పంపిణీ



### ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్

కామారెడ్డి, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్ ఎన్జీవో అధ్వర్యంలో భవానిపేట్ చిల్డ్రన్ హెూమ్ విద్యార్థులకు టి షర్ట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవన్ నాయక్ మాట్లాడుతూ పేద పిల్లలకు ప్రతి ఒక్కరూ తమ యొక్క సామాజిక బాధ్యతగా అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రధాన కార్యదర్శి మసూద్ , గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ చౌహాన్, చిల్డ్రన్ హెూమ్ ప్రతినిదులు సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేశాకే ఎన్నికల ప్రచారానికి రావాలి

### బీజేపీ రైతు సత్యాగ్రహ దీక్షలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజకీయాలపై ఉన్న ప్రేమ, రైతులపై లేదు. సర్కార్ కు ముందుచూపు లేకపోవడంతోనే పంటలు ఎండిపోయాయి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా.. సాగు నీరు, విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేశారని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు.
ఎన్నికల సమయంలో అన్నదాతలకు అబద్ధపు హామీలు ఆశ చూపి అధికారంలోకి వచ్చారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు. రూ. 2 లక్షల రుణమాఫీ ఇవ్వలేదు. పంటకు రూ. 500 బోనస్ ఇవ్వలేదు. రూ. 15000 రైతు భరోసా సాయం ఇవ్వలేదు. కౌలు రైతులకు రూ. 12000 సాయం ఇవ్వలేదు. సాగు నీరు లేదు, సబ్సిడీలు లేవు. ఇప్పుడు పంటలు ఎండిపోతే పరిహారం ఇచ్చే దిక్కు లేదు. వెంటనే పంట నష్టపోయిన రైతులకు సాయం అందించాలి. రైతులకు ఇచ్చిన హామీల విషయంలో అన్నదాతలకు క్షమాపణ చెప్పాలి. దమ్ముంటే హామీలు అమలు చేశాకే లోక్ సభ ఎన్నికల ప్రచారానికి రావాలి. లేకుంటే ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ నేతలను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తారని అన్నారు..

# శాంత్రి భద్రతల పరిరక్షణకై పోలీస్ శాఖ పనిచేస్తుంది

### - ఎస్పి రక్షితమూర్తి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె.మూర్తి, ఐపిఎస్ అన్నారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎస్పి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 03 ఫిర్యాది దారులు రావడం జరిగినది.



పరస్పర గొడవలు 02
భూ తగాదా ఫిర్యాదులు 01.వచ్చాయని జిల్లా ఎస్పీ, పిఆర్వో రాంచందర్ తెలియచేశారు.

# నీళ్ళ గంట బెల్ తో భానుడి ప్రతాపానికి చెక్ పెట్టండి

### - చిన్నపొర్ల విద్యార్థుల నుంచి ఓ చిన్న ప్రయోగం

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం, ఊట్కూరు మండల పరిధిలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో వాటర్ బెల్ (నీటి గంట) కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లలు వేసవి ప్రతాపానికి తట్టుకునే విధంగా తప్పకుండా ప్రతి గంటకు ఒకసారి నీళ్లు తాగడం వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఇది పాఠశాలకు వచ్చిన సమయంలోనే కాకుండా ఇంటి దగ్గర కూడా కొనసాగించాలని కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించి వారితో కూడా అమలు చేయాలని కోరారు. మట్టి కుండలో నీళ్లు తాగాలని నిమ్మరసం, మజ్జిగ, పెరుగు తీసుకోవాలని వేసవికి సంబంధించిన పూర్తి జాగ్రత్తలు తీసుకోకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ముందు జాగ్రత్తలు పాటించడం వల్ల అన్ని రకాల సురక్షితమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రాయల్ హన్నా, ఉపాధ్యాయులు నరసింహ, భాస్కర్ డిఆర్పి శ్రీకాంత్ మిగతా ఉపాధ్యాయ



బృందం లక్ష్మణ్, శవంత, రఘు, జ్యోతి, రేవతి,వాణి తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పి నాయకులు రాజీనామా బిజెపి కి టచ్

### - 20 మంది కార్యకర్తలతో కలిసి సిద్ధమేనా..?
### - కాంగ్రెస్ పార్టీలో చేరుతారా..?

దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): బీఎస్పి పార్టీని వీడి గోడ దూకేందుకు వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, దేవరకద్ర నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బోయిని కురుమూర్తి, మదనాపురం మండల అధ్యక్షులు బురాన్ 20మంది కార్యకర్తలతో కలిసి సిద్ధమైన నాయకులు బీజేపీ ఖాతాలో పడుతున్నారా గోడ దూకే నేతలు ఇప్పుడు బిజెపి లోకి పోవాలా వద్దు అన్నట్లు ఆలోచనలో కొన్ని రోజులుగా తాము బీఎస్పి పార్టీ దిగి కమలం గూటికి చేరేందుకు ఎక్కడికి అక్కడ సన్నాహాలు చేసుకున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. బీజేపీలో





చేరాలని వారిపై తీవ్రస్థాయిలో సొంత పార్టీలో నేతలు కార్యకర్తలు నుంచి ఒత్తిడి పెరిగిందని నాయకులు ఆలోచన అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరుతారా లేదా ఏ పార్టీ చేరుతారని వేచి చూడాలి.

# కురుమ సంఘం నూతన మండల అధ్యక్షునికి ఘన సన్మానం



రాజాపేట, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన వస్పరి సుధాకర్ ను సోమవారం రేణికుంట కురుమ సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దయ్యాల శ్రీనివాస్, రేణిగుంట కురుమ సంఘం అధ్యక్షులు పోసుకొండ బాబు, కోరే వీరయ్య, కోరే మల్లేశం, కోరే కృష్ణ, తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



### - తెలిపిన జిల్లా కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 08(తీన్మార్ న్యూస్): జిల్లా ప్రజలకు కలెక్టర్ శశాంక ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరువుకోవాలని అభిలాషించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# అప్పుడు పసుపు.. ఇప్పుడు చక్కెర

### నిజామాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన ఎజెండాగా బోర్డుల ఏర్పాటు హామీలు


2014లో బిఆర్ఎస్ ఎంపిగా గెలిచిన కల్వకుంట్ల కవిత అనేకమార్లు లోక్‌సభలో పసుపు బోర్డు అంశాన్ని ప్రస్తావించారు. కేంద్ర మంత్రులను కలిశారు. కానీ బోర్డు ఏర్పాటు దిశగా ఎలాంటి అడుగులు ముందుకు పడలేదు. దీంతో బోర్డు సాధించడంలో కవిత కూడా వైఫల్యం చెందారని అసంతృప్తి పసుపు రైతుల్లో నెలకొంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఆమె పోటీ చేసినా ఓటమి పాలయ్యారు. బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి, ధర్మపురి అర్వింద్ ఆర్మూర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా పసుపు రైతులకు బాండ్ పేపర్ రాసి ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కి సైతం కూడా రాసి ఇచ్చారు. అప్పటి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం ఆర్మూర్ సభలో పసుపు బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అదే అర్వింద్‌కు కలిసి వచ్చింది. కానీ ఎంపి అయ్యాక బోర్డు ఏర్పాటులో ఆయన మొదట యూటర్న్ తీసుకున్నారు. కానీ పసుపు సాగు విస్తీర్ణం, మార్కెటింగ్ ఎగుమతుల విషయంలో చొరవ తీసుకున్నారు. అయినప్పటికీ బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పసుపు బోర్డు విషయంలో అర్వింద్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ వచ్చారు. ఇదే అంశాన్ని 2024 ఎన్నికల్లో ప్రస్తావించి అర్వింద్‌ను ఇరుకునపెట్టాలని వ్యూహరచన చేశాయి. ఈ పరిణామాలతో అప్రమత్తమైన అర్వింద్ ఢిల్లీ స్థాయిలో పావులు కదిపారు. బోర్డు కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలను అదే పనిగా ఒత్తిడి చేశారు. దీంతో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోడీ స్వయంగా బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఆ మేరకు పార్లమెంట్‌లోనూ చట్టం చేశారు. రాష్ట్రపతి నుంచి గెజిట్ సైతం వచ్చింది. దీంతో ఈసారి బోర్డు వ్యవహారానికి ప్రాధాన్యత లేకుండా పోయింది. ఈదఫా లోక్‌సభ ఎన్నికల్లో నిజాం చక్కెర ఫ్యాక్టరీ వ్యవహారం తెర మీదికి తెచ్చేలా ప్రధాన పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఆసియాలోనే ఖ్యాతి గాంచిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలు బోధన్, మెట్‌పల్లిలో ఉన్నాయి. ఈ రెండు ఫ్యాక్టరీలను చంద్రబాబు ప్రభుత్వం 2004లో ప్రైవేట్ పరం చేసింది. అప్పటి బిజెపి నేత గోకరాజు ఫ్యాక్టరీని 51 శాతం వాటా కొనుగోలు చేయడంతో ఆ ఫ్యాక్టరీ నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీగా మారింది. కానీ లాభాలు లేకపోవడంతో 2014లో కిరణ్‌కుమార్ రెడ్డి హయాంలో మూతపడింది. అయితే, అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఫ్యాక్టరీని తెరిపిస్తామని టిఆర్ఎస్ హామీ ఇచ్చింది.



కానీ కెసిఆర్ ప్రభుత్వం హామీ నిలబెట్టుకోలేకపోయింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. దీంతో నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లోని సుమారు 20 వేల మంది చెరుకు రైతుల్లో ఆశలు చిగురించాయి. అయినప్పటికీ ప్రధాన పార్టీల అభ్యర్థులు షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణే ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇదే అంశం ప్రధాన ఎజెండా మారనుంది. 2025లోపు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టంగా చెబుతున్నారు. బిజెపి ఎంపి అర్వింద్ సైతం ఇదే హామీతో ముందుకొస్తున్నారు. అసాధ్యమానుకున్న పసుపు బోర్డు సాధించిన తాను అలాగే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని రైతులకు భరోసా ఇస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికలప్పుడు నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు వ్యవహారం జాతీయ స్థాయిలో దుమారం రేపింది. ఈసారి ఎన్నికల్లో చక్కెర ఫ్యాక్టరీ తెరమీదకి రాబోతోంది. ఫ్యాక్టరీ పునరుద్ధరణ హామీతోనే ప్రధాన పార్టీలు ప్రచార బరిలోకి దిగబోతున్నాయి. 2019 ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి 176 మంది పసుపు రైతులు నామినేషన్లు వేయడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణ కోసం ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తెచ్చుకోవాల్సి వచ్చింది. నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు చెందిన 176 పసుపు రైతులు బోర్డు ఆవశ్యకతను కేంద్రం గుర్తించేలా ఎన్నికల బరిలోకి దిగారు. రెండు జిల్లాల పరిధిలో పసుపు సాగు సుమారు 40 వేల ఎకరాల్లో జరుగుతోంది. జిల్లాలో పండిస్తున్న పసుపు అనేక దేశాలకు ఎగుమతి అవుతోంది. అందుకే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని రైతులు దశాబ్దాల తరబడి నుంచి డిమాండ్ చేస్తున్నారు.

# కోటి మొక్కలు నాటిన వనజీవి

ఖమ్మం: ఆరోగ్యం సహకరించకపోయినా అలుపెరగని యోధునిలా మొక్కలు నాటుతూనే దరిపల్లి రామయ్య. దరిపల్లి రామయ్య అంటే టక్కున గుర్తు రాకపోవచ్చు కానీ .. ఎవ్వరికీ పరిచయం చేయనక్కర్లేని ఆయనే వనజీవి రామయ్య.జనంలో వనం ఉండటం కాదు.. వనంలోనే జనం ఉండాలి." అనే సూక్తిని మనసా, వాచా, కర్మణా నమ్మి నేటికీ ఆచరిస్తున్న మహోన్నత వనజీవి మన దరిపల్లి రామయ్య. ఎమ్మెల్యేగా గెలిస్తే ఐదేళ్ల పాటు సంపదని పోగేసుకోవాలని ఆలోచిస్తారు. మంత్రి పదవి చేజిక్కితే ముని మనవళ్ల వరకు తరతరాలు కూర్చుని తినాలని స్కెచ్ వేస్తారు. ఇది లోకం పోకడ.అయితే దరిపల్లి రామయ్య "మొక్క"వోని అకుంఠిత దీక్షకు కేంద్ర ప్రభుత్వమే మెచ్చి "పద్మశ్రీ"ని ప్రధానం చేసింది. అంతటి గొప్ప కిరీటం నెత్తిన ధరించిన్నప్పటికీ ఆయన గర్వాన్ని వీడి ఇంకా మొక్కలు నాటుతూనే ఉండటం గొప్ప విశేషం. ఆయన జీవనపర్యంతం ఇప్పటికి కోటి మొక్కలకు పైగా నాటారంటే ఔరా.! అనక మానరు."చెట్లను పెంచండి.. ఆరోగ్యకరమైన పచ్చటి వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పంచండి.." అంటూ 92 ఏళ్ల వయసులోనూ ఆయన కొత్త కొత్త మొక్కలకు అంకురార్పణ చేస్తూనే ఉన్నారు.మూడు పదుల వయసొస్తేనే మోకాళ్ళు సహకరించని ఈ మందుల కాలంలో తొమ్మిది పదుల వయసు మీరినా తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా సమాజం కోసం పోరాడుతున్నారు దరిపల్లి రామయ్య. ఆయన నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా ఎదిగి పచ్చదనాన్ని పంచుతుంటే రోడ్డు విస్తరణ క్రమంలో నరికి వేస్తుంటే మౌనంగా ఆ వేదనను భరించారు రామయ్య.అయినా కుంగిపోకుండా ఎక్కడి నుంచో కొత్త కొత్త విత్తనాలను తీసుకొచ్చి వాటికి మొక్కలుగా పురుడు పోస్తున్నారాయన. తన తుది శ్వాసను వదిలే వరకు మొక్కలు పెంచడమే తన పని అంటూ ముందుకు సాగుతున్నారు పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య.సమాజంలో చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను ప్రతి ఒక్కరికీ వివరిస్తూ తాను పెంచిన చెట్లు ఎందరికో ఫలాలను, నీడను ఇస్తుంటే చూసి మురిసిపోతుంటాడు. అంతేకాకుండా ఒంట్లో శక్తి ఉన్నంతసేపు ఏదో ఒక కొత్త మొక్కని నాటడమే తనకు ఇష్టమని చెబుతారాయన.పద్మశ్రీ అవార్డు గ్రహీత అయినా ఎప్పుడూ రోడ్డు వెంట ఏదో ఒక మొక్కను నాటుతూ ఒక సామాన్యుడిలా కనిపిస్తారు రామయ్య. ఆయన ఇంటికి ఎవరొచ్చినా ఒక మొక్కను బహుమతిగా ఇవ్వడాన్ని ఆనవాయి తీగా మార్చుకున్నారు. దీన్నిబట్టి ఆయనకి మొక్కల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవు తుంది. ప్రతి



వేసవిలో రామయ్య వివిధ ప్రాంతాల కు వెళ్లి అక్కడ దొరికే విత్తనాలను సేకరించి వాటిని వర్షాకాలంలో చల్లి కొత్త మొక్కల పెంపకానికి ప్రయత్నిస్తూ ఉంటారు.తన కృషిలో కుటుంబ సభ్యుల సహకారంతోపాటు తన భార్య జానమ్మ ఎప్పుడూ తోడునీడగా నిలుస్తుందని చెబుతారు. మొక్కలను పెంచి రేపటి సామాజహితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రామయ్య చివరికి వారి కొడుకులు, మనవరాళ్లకు సైతం చెట్ల పేర్లను పెట్టుకోవడం విశేషం.దరిపల్లి రామయ్య కృషి ని కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. కోటి మొక్కలు నాటిన మహా మనిషిగా ఆయన్ను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా రామయ్య ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా దరిపల్లి రామయ్యను రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించింది. "ఒక గుడి లేక బడి ఎక్కడైనా ఒక మొక్క నాటండి." అనే నినాదంతో భావి తరాలకు మెరుగైన ఫలాలను అందించాలన్న సంకల్పంతో నేటి యువత మందుకెళ్ళాలనే సత్ సంకల్పాన్ని ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లి నర్సరీల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చిందిఅలాగే రామయ్య కృషి అసామాన్య మని ఆయనకు మరింత గుర్తింపు అవసరమని వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం 6వ తరగతిలో వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చడం గొప్ప పరిణామం.
అడవులు అంతరించి పోతున్న ఈ తరుణం లో రేపటి సామాజాహితం కోసం, వన్య జీవుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యంగా ముందడుగు వేయాలని రామయ్య పిలుపునిస్తుంటారు. ఆయన పిలుపుని సవీకరించే వారు వాస్తవానికి నూటికి ఒక్కరు కూడా లేకపోవచ్చు. అయినా ఆయన కుంగిపోరు.మండుటెండని సైతం లెక్క చేయకుండా ఆయన నాటిన మొక్కలకు ప్రాణం పోసేందుకు నీటిని బండిపై మోసుకెళ్లి పోస్తారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకో వాల్సిన సమయంలోనూ ఆయన అలసట ఎరుగకుండా విత్తిన విత్తుల కు నీళ్లు పోస్తూనే ఉన్నారు. విత్తనాల్ని వాటిని మొక్కలుగా మార్చేం దుకు తహతహలాడు తున్నారు. తాగేందుకే నీరు దొరకనిఈ గడ్డు పరిస్థితు ల్లో తన బండి చుట్టూ నీటి క్యాన్లు కట్టుకొని మొక్కలకు నీరు పోసి బతికించడం కోసం పడుతున్న తాపత్రయానికి ప్రతి ఒక్కరూ హాట్సాఫ్ చెప్పక తప్పదు.

# ఆ రెండు నియోజకవర్గాలు హాట్ గురు

గుంటూరు, ఏప్రిల్ 5 (న్యూస్ పల్స్): ఈసారి ఎన్నికల్లో గుంటూరు ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాలు కీలకం. ఈ రెండు నియోజకవర్గాలు కొన్ని విషయాల్లో ప్రత్యేకత సంతరించుకున్నాయి. విజయవాడ తూర్పు లో 1983 నుంచి ఏ పార్టీ గెలిచినా.. ముస్లిం అభ్యర్థి గెలుపొందుతూ వస్తున్నారు. గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి సంబంధించి.. రాష్ట్రంలోనే ఇద్దరు మహిళా నేతలు ముఖాముఖిగా పోటీకి దిగుతున్న ఏకైక నియోజకవర్గంగా నిలిచింది.దీంతో అందరి దృష్టి ఈ రెండు నియోజకవర్గాల పైనే ఉంది.గుంటూరు పార్లమెంట్ స్థానం పరిధిలోని గుంటూరు ఈస్ట్ జనరల్ నియోజకవర్గం. అయినా సరే ఇక్కడ ముస్లింలదే పెత్తనం. పార్టీ ఏదైనా ఇక్కడ ముస్లిం అభ్యర్థి గెలవడం గత నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతోంది. గుంటూరు సిటీ తో పాటు రూరల్ మండలంలో కొంత భాగం ఈ నియోజకవర్గంలో ఉంది. 2,29,830 మంది ఓటర్లు ఉన్నారు. జనాభాలో ముస్లింలది అగ్ర భాగం. కమ్మ, వైశ్యతో పాటు ఇతర వర్గాలు కూడా ఉన్నాయి. టిడిపి ఆవిర్భావం తర్వాత తొమ్మిది ఎన్నికలు జరిగాయి. అందులో నాలుగు సార్లు కాంగ్రెస్, మూడుసార్లు టిడిపి, రెండుసార్లు వైసీపీ గెలిచింది.2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ మస్తాన్ వలి.. పిఆర్పి అభ్యర్థి షేక్ షేక్ పై గెలుపొందారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన లాల్ జాన్ బాషా సోదరుడు జియావుద్దీన్ మూడో స్థానంలో నిలిచారు. 2014లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన షేక్ ముస్తఫా టిడిపి అభ్యర్థి మద్దాలి గిరి పై విజయం సాధించారు.

# నల్లగొండ లోక్ సభ నియోజకవర్గ ముఖ చిత్రం

**- సీపీఐ ఆరు సార్లు విజయం**

**- గుత్తా టీడీపీ నుంచి ఒకసారి, కాంగ్రెస్ నుంచి రెండుసార్లు విజయం**

పెద్దవూర: తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో నల్గొండ ఒకటి. ఈ లోక్‌సభ నియోజకవర్గంలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. మొదటి లోక్‌సభ నుంచి దాదాపు అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ లేదా టీడీపీ, సీపీఐ, బీజేపీ పార్టీ హవా కనిపించింది. అయినప్పటికీ కూడా అప్పట్లో నల్గొండలో మాత్రం సీపీఐ ఎక్కువసార్లు విజయం సాధించింది. మొదటి లోక్‌సభ నుంచి మూడో లోక్‌సభ వరకు, ఆ తర్వాత పదో లోక్‌సభ నుంచి పన్నెండో లోక్‌సభ వరకు, అనంతరం పద్నాలుగవ లోక్‌సభకు లెఫ్ట్ పార్టీ ప్రాతినిధ్య వహించింది.

1952 నుంచి 2019 వరకు లోక్ సభ గెలిచిన అభ్యర్థుల వివరాలు..

1952లో రావి నారాయణ రెడ్డి (సీపీఐ), 1957లో దేవులపల్లి వెంకటేశ్వర రావు (సీపీఐ), 1962లో రావి నారాయణ రెడ్డి (సీపీఐ), 1967లో కాంగ్రెస్ పార్టీ నుంచి మొహమ్మద్ యూనస్ సలీమ్, 1971లో తెలంగాణ ప్రజా సమితి నుంచి రామకృష్ణారెడ్డి, 1977లో కాంగ్రెస్ నుంచి అబ్దుల్ లతీఫ్, 1980లో కాంగ్రెస్ నుంచి దామోదర్ రెడ్డి గెలిచారు. 1984లో టీడీపీ నుంచి రఘుమారెడ్డి విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్ నుంచి చకిలం శ్రీనివాస రావు, 1991, 1996లలో సీపీఐ నుంచి బొమ్మగోని ధర్మభిక్షం (రెండుసార్లు), 1998 నుంచి అదే పార్టీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి గెలిచారు. 1999లో టీడీపీ నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి 2004లో సీపీఐ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి, 2009, 2014లలో కాంగ్రెస్ నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి గెలిచారు. ఆ తర్వాత ఆయన అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

తెలంగాణ రాష్ట్రంలో(2014)

2014 లోక్‌సభ ఎన్నికల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ చేసి 1,93,156 ఓట్లతో గెలిచారు. గుత్తాకు 4,72,093 ఓట్లు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తేరా చిన్నపరెడ్డికి 2,78,937 ఓట్లు, టీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి 2,60,677 ఓట్లు వచ్చాయి. ఇక్కడి నుంచి పలుమార్లు గెలుపొందిన సీపీఐ(ఎం) 2014 ఎన్నికల్లో కేవలం 54,423 ఓట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. చివరిసారి 2004 గెలిచిన సీపీఐ(ఎం) 2009లో రెండోస్థానానికి, 2014లో నాలుగోస్థానానికి పడిపోయింది.

నల్గొండ లోక్ సభ నియోజకవర్గం పరిధిలో ఓటర్లు

నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో 14,95,580 మంది ఓటర్లు ఉన్నారు. 7,47,281 మంది పురుష ఓటర్లు, 7,48,299 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 2014లో 11,89,399 మంది ఓట్లు వేశారు. 80 శాతం ఓటింగ్ నమోదయింది. పురుషులు 6 లక్షలకు పైగా, మహిళలు 5,87వేలకు పైగా ఓట్లు వేశారు. ఈ లోక్‌సభ నియోజకవర్గంలో మొత్తం జనాభా 20,43,419. గ్రామీణ జనాభా 76.24 శాతం, పట్టణ జనాభా 23.76 శాతంగా ఉంది. అప్పటి ప్రస్తుత ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి. ఆయన 2014లో కాంగ్రెస్ నుంచి గెలిచి ఆ తర్వాత టీఆర్ఎస్ పార్టీలో చేరారు. టీడీపీ నుంచి ఒకసారి, కాంగ్రెస్ నుంచి రెండుసార్లు.. మొత్తం మూడుసార్లు విజయం సాధించారు. 2014లో కాంగ్రెస్ నుంచి గెలిచిన తర్వాత టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

2019 లో లోక్ సభ కు పోటీ చేసిన అభ్యర్థులు

2019 నల్గొండ పార్లమెంట్ ఎన్నిక లో మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.అందులో కాంగ్రెస్ పార్టీనుంచి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి వేమిరెడ్డి నర్సిహమ్మా రెడ్డి, బీజేపీ నుంచి గార్లపాటి జితేందర్ కుమార్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నుంచి మల్లు లక్ష్మి బరిలో వున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తం కుమార్ రెడ్డికి 5,55,08 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహమ్మ రెడ్డి కి 500120 ఓట్లు, బీజేపీ అభ్యర్థి గార్లపాటి జితేందర్ కుమార్ కు 52559ఓట్లు, సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మి కి 25062 ఓట్లు నమోదయ్యాయి. ఈ ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి పై 4488 స్వల్ప ఓట్ల మెజారిటీ సాధించి విజయం సాధించారు. అందులో 13 మంది ఇండిపెండెంట్, కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం), జనసేన, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, బహుజన ముక్తి పార్టీ, అంబేద్కర్ జాతీయ కాంగ్రెస్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా, తెలంగాణ సకల జనుల పార్టీ, బహుజన రాజ్యం పార్టీల నుంచి ఒక్కొక్కరు పోటీ లో వున్నారు. వీరందరు డిపాజిట్లు కోల్పోయారు.

ఉమ్మడి నల్గొండ లోక్ సభ నియోజకవర్గంలో



నల్గొండ లోక్‌సభ నియోజకవర్గంలో అసెంబ్లీ నియోజక వర్గాల సంఖ్య 12 మొత్తం 1,455,016 మంది ఓటర్లను కలిగి ఉంది, వీరిలో 720,289 మంది పురుషులు, 734,727 మంది మహిళలు ఉన్నారు, భారత ఎన్నికల సంఘం 2009 డేటా సూచించింది. 2001 జనాభా లెక్కల ప్రకారం, ఈ పార్లమెంటరీ నియోజకవర్గం జనాభా 110,651. ఈ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద రాతి కట్టడం, దేశంలోని అత్యంత ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణలలో ఒకటైన నాగార్జున సాగర్ కూడా ఈ నియోజకవర్గంలోనే ఉంది. నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం యొక్క పరిమాణం మరియు నిర్మాణం ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 4లో వివరించబడింది. ఈ పార్లమెంటరీ నియోజకవర్గం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా మెజారిటీ పర్యాయాలు గెలిచింది. నల్గొండ జిల్లా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తిరుగుబాటు చరిత్రను కలిగి ఉంది, ఈ కాలంలోని భీకర పోరాటాలలో ఒకటి. రెడ్ కారిడార్‌లో భాగంగా, నల్గొండ జిల్లాలో భీమిరెడ్డి నరసింహా రెడ్డి, రావి నారాయణ రెడ్డి వంటి ప్రముఖ నాయకులు, ఫ్యూడల్ సెర్ఫోడమ్‌ను వ్యతిరేకిస్తూ తమ జీవితాలను త్యాగం చేసిన మల్లు స్వరాజ్యం వంటి మహిళలు ఉన్నారు. ఈ జిల్లా దేశంలోని 250 ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలలో ఒకటిగా గుర్తింపు పొందింది, అయినప్పటికీ నాగార్జున సాగర్ నీటిపారుదల ప్రాజెక్ట్, అలిమేనేటి మాధవ రెడ్డి ప్రాజెక్ట్ వంటి కొన్ని ప్రధాన ప్రాజెక్టులు ఇక్కడ అభివృద్ధి చెందాయి. ఇది బ్యాక్‌వర్డ్ రీజియన్ గ్రాంట్ ఫండ్ ప్రోగ్రామ్ కింద నిధులు సమకూరుస్తోంది.

# కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ హౌస్ అరెస్ట్



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత బక్క జడ్సన్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీని కలవడానికి వెళ్తున్న బక్క జడ్సన్‌ను పోలీసులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా బక్క జడ్సన్ మాట్లాడుతూ.. తాను పార్టీ నుంచి కేవలం సస్పెండ్ మాత్రమే అయ్యాను. తాను ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుడినే. కాంగ్రెస్ ప్రభుత్వంలో తనను అరెస్టు చేయడం ఏంటో అర్థం కావడం లేదు. టీడీపీ నుంచి వచ్చిన వ్యక్తి సీఎం అయి ఇంకా మమ్మల్ని శత్రువులను చూసినట్టు చూస్తున్నాడని జడ్సన్ మండిపడ్డారు. రైతుబంధు డబ్బులు రూ. 7 వేల కోట్లు ఎవరి అకౌంట్‌లోకి డైవర్ట్ అయ్యాయో రాహుల్ గాంధీని కలిసి అడుగుతానని తెలిపారు. తనను ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేశారో కూడా అడుగుతానని బక్క జడ్సన్ పేర్కొన్నారు.

# కేబుల్ బ్రిడ్జిపై హిట్ అండ్ రన్.. ఇద్దరు యువకులు మృతి



హైదరాబాద్: మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి ఇద్దరు యువకులు ఫొటోలు దిగుతుండగా.. గుర్తు తెలియని కారు ఒకటి వేగంగా ఢీకొట్టి వెళ్లిపోయింది. అత్యంత వేగంగా కారు ఢీకొనటంతో.. స్పాట్ లోనే ఓ యువకుడు చనిపోగా.. మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. 26 ఏండ్ల అనీల్ ఒకరు కాగా.. మరో యువకుడిని గుర్తించాల్సి ఉంది. ఈ ఘటనను సీరియస్ గా తీసుకుని విచారణ చేస్తున్నారు పోలీసులు. ఈ ఘటనపై హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు.. ప్రమాదానికి కారణమైన కారును సీసీటీవీ పుటేజ్ ఆధారంగా గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై చట్ట పరంగా కఠన చర్యలను తీసుకుంటామని తెలిపారు.

# ఆదిభట్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ కామండ్ల యాదగిరి.?

**- ఛైర్మన్, వైస్ చైర్మన్ రెండూ కాంగ్రెస్ కే**

**- చేతులెత్తేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు!**

**- కొంగరకలాన్ కు మొండిచేవి చూపిన ఇరు పార్టీలు**

**- ముందస్తు ఒప్పందం తప్పిన వైనం**

**- యాదగిరి కోసం తప్పుకున్న బీఆర్ఎస్ కౌన్సిలర్**

**- ఐదుగురు కౌన్సిలర్లున్న ఒక్క పదవి దక్కించుకోని వైనం..**

**- శనివారం ఉదయం 11 గంటలకు తేలిపోనున్న ఫలితం**

రంగారెడ్డి : ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్గా మర్రి నిరంజన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక కానున్న నేపథ్యంలో వైస్ చైర్మన్గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కామండ్ల యాదగిరి ఎన్నిక దాదాపు ఖరారు అయినట్లే. ముందస్తు ఒప్పందాన్ని తప్పి.. రెండు పదవులు కాంగ్రెస్కే కట్టబెడుతున్న వైనం ఆదిభట్లలో చోటు చేసుకుంటుంది. మెజార్టీ సభ్యులున్న బీఆర్ఎస్, అందులోనూ కొంగర కలాన్ కౌన్సిలర్ల మధ్య గ్రూపు గదాలతో ఒకరిపై ఒకరు పై చేయి సాధించేందుకు పక్క పార్టీ సభ్యులకు మద్దతు ఇచ్చే పరిస్థితి ఏర్పడిందా..? అవుననే విశ్వసనీయ సమాచారం. ఆదిభట్ల మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్లకు గాను ప్రస్తుతం పాలకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సమాన బలం ఉన్నది. బీఆర్ఎస్ కౌన్సిలర్లుగా గోపగల్ల మహేందర్,



వనం శ్రీనివాస్, కోరే కళమ్మ, నగేష్, మౌనిక, కృష్ణంరాజు ఉన్నారు. అటు కాంగ్రెస్లో మౌనిక, అర్చన, లావణ్య, నిరంజన్ రెడ్డి, హరిదాస్, యాదగిరి, ఆర్థిక ఉన్నారు. మరోవైపు బీజేపీ నుంచి పొట్టి రాములు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో కోరే కళమ్మ, కొత్త ఆర్థిక ఎన్నికకు దూరంగా ఉంటున్నారు. వీరి ఇరువురు ఇన్నాళ్లు చైర్మన్, వైస్ చైర్మన్ గా కొంగరకలాన్, ఆదిభట్ల నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరిపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు కలిసి అవిశ్వాసంతో దింపేశారు. అయితే ఆ సందర్భంగా కుదిరిన ఒప్పంద ప్రకారం చైర్మన్ కాంగ్రెస్, వైస్ చైర్మన్ బీఆర్ఎస్ తీసుకోవాలి. నిన్నటి వరకు కొనసాగిన కలమ్మకే వైస్ చైర్మన్గా అవకాశం ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ నేడు జరగనున్న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కోరే కలమ్మకు మరోసారి అవకాశం ఇవ్వవద్దని కౌన్సిలర్లు అందరూ ముక్తకంఠంగా ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.ే అదే పార్టీకి చెందిన గోపగల్ల మహేందర్, మనం శ్రీనివాస్ మధ్య వైస్ చైర్మన్ విషయంలో తీవ్ర పోటీ నెలకొంది. మరోవైపు కాంగ్రెస్ నుంచి సైతం తనకు అవకాశం కల్పించాలని కామండ్ల యాదగిరి సైతం పట్టుబడుతున్నారు. అయితే చివరి నిమిషంలో బీఆర్ఎస్ పార్టీలో వర్గ పోరుతో వైస్ చైర్మన్ గా పోటీలో నుంచి గోపగల్ల మహేందర్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. దాంతో బీఆర్ఎస్ వనం శ్రీనివాస్, కాంగ్రెస్ కామండ్ల యాదగిరి మధ్య పోటీ నెలకొంది. ఎవరు వెనక్కి తగ్గకపోవడంతో ఇరువురి మధ్య డ్రా వేసినట్లు తెలుస్తోంది. ఆ తీసిన డ్రా విధానంలో వైస్ చైర్మన్ గా కామాండ్ల యాదగిరికి వరించినట్లు వినికిడి. దాంతో కామండ్ల యాదగిరిని వైస్ చైర్మన్ చేసేందుకు కౌన్సిలర్లు అంచనాకు వచ్చినట్లు సమాచారం.

కొంగర కలాన్ కు మంది " చెయ్యి "

ఆదిభట్ల మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లున్నారు. వీరిలో కొత్త ఆర్థిక, గోపగల్ల మహేందర్, మనం శ్రీనివాస్, ప్రభుదాస్, నగేష్ ఐదుగురు కౌన్సిలర్లు కేవలం కొంగరకలాన నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు కాంగ్రెస్ ముగ్గురు బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెజార్టీ సభ్యులు కలిగిన కొంగరకలానికే చైర్మన్ అవకాశం కల్పించింది. ఆ తర్వాత అత్యధిక సభ్యులు కలిగిన ఆదిభట్లకు వైస్ చైర్మన్గా కోరే కలమ్మను ఎన్నుకున్నారు. కానీ వీరిని అవిశ్వాసం ద్వారా పదవి నుంచి దింపేశారు. అయితే కొంగరకలాన్ నుంచి ప్రాతినిధ్యం వయసున్న చైర్మన్ ఆర్థికను దింపేసినప్పటికీ.. కనీసం వైస్ చైర్మన్ పదవి నైనా తమ గ్రామానికి వరిస్తుందిలే అన్న ఆశలు కొంగరకలాన్ ప్రజల్లో ఆశలు నెలకొన్నాయి.

కానీ కౌన్సిలర్ల ఆదిపత్య పోరు కారణంగా ఉన్న చైర్మన్ పదవి పోయినా.. కనీసం వైస్ చైర్మన్ కూడా వచ్చే పరిస్థితి దరిదాపుల్లో కనిపించడం లేదు. దాంతో గ్రామస్తులు సదరు కౌన్సిలర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ప్రధమ పౌరుడి స్థానం కోల్పోయిన ద్వితీయ స్థాయి కలిగిన వైస్ చైర్మన్ పదవిని తెచ్చుకోలేని కొంగర కలాన్ కౌన్సిలర్ల నిర్ణయం పట్ల భగ్గుమంటున్నారు. ఇంతమంది కౌన్సిలర్లు ఉండి కూడా ఒక్క పదవిని తెచ్చుకోకుడా కొంగర కలాన్ పరువును బజారున పెట్టారని మండిపడుతున్నారు. కనీసం బీఆర్ఎస్ లో వర్గ పోరు ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్కైనా వైస్ చైర్మన్ ఇచ్చి కొంగరకలాన్ పరువు కాపాడాలని, ఆ ప్రయత్నం గ్రామ కౌన్సిలర్లు చేయాలని సూచిస్తున్నారు. చివరికి మెజార్టీ కలిగిన కొంగరకలాన్ కౌన్సిలర్లు ఏ మేరకు నిర్ణయం తీసుకుంటారన్నది శనివారం ఉదయం 11 గంటలకు తేలిపోనుంది. అప్పటివరకు వేచి చూడాల్సిందే.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన మాదాపూర్ ఎస్ఐ

శేరిలింగంపల్లి: హైదరాబాద్ లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు చాకచక్యంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఎస్ఐ రంజిత్ రూ. 20 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

అలాగే రైటర్ విక్రమ్‌ను కూడా ఎసీబీ విచారిస్తుంది. . న్యాయం చేయాలి అంటూ పోలీసు స్టేషన్ కు వచ్చిన బాధితుడి వద్ద లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఏ ఎస్సై రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఓ సెక్టార్ ఎస్సైగా పనిచేస్తున్న రంజిత్ వద్దకు ఓ బాధితుడు ఇటీవల తనకు న్యాయం చేయాలంటూ వచ్చాడు. అయితే కొంత మొత్తంలో డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందని తెలియజేశాడు. అప్పటికే కొంత మొత్తంలో డబ్బులు ముట్ట చెప్పిన బాధితుడు శనివారం మిగతా డబ్బులను ఎస్సై రంజిత్ సూచనల మేరకు రైటర్ విక్రమ్ కు ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రంజిత్, రైటర్ విక్రమ్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

# ములుగు సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్..

## ముగ్గురు మావోయిస్టులు మృతి

ములుగు: తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టులు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.

ములుగు జిల్లా కర్రిగుట్టలు-ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారు. తప్పించుకునే క్రమంలో భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. ప్రతిగా పోలీసులు జరిపిన ఫైరింగ్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించారని అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో ఏకే-47తోపాటు మూడు తుపాకులు, పేలుడు పదార్థాలు లభించాయని చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, గత సోమవారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్చోలి-లేంద్ర అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో బీజాపూర్ డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, ఎస్టీఎఫ్, కోబ్రా బృందాలు కూంబింగ్



చేపట్టగా ఎందురుకాల్పులు జరిగాయి. పోలీస్ బృందాలకు మావోయిస్టులకు మధ్య సుమారు ఎనిమిది గంటల పాటు ఎన్‌కౌంటర్ జరిగినట్లు సమాచారం. కాల్పుల అనంతరం ముగ్గురు మహిళలతో సహా 13 మంది మావోయిస్టుల మృతదేహాలు పోలీసులకు లభించాయి. సంఘటన స్థలం నుంచి భారీ మొత్తంలో మందుగుండు సామగ్రి, ఒక ఏకే 47, ఎల్‌ఎంజీ ఆయుధం, 303 బోర్ రైఫిల్, 12 బోర్ రైఫిల్స్, రాకెట్ లాంచర్లు, భారీ పరిమాణంలో బీజీఎల్ షెల్స్, విప్లవ సాహిత్యం, నిత్యావసర సరుకులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన

హైదరాబాద్ : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లాల్సిన ఇండిగో విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది.

దీంతో శనివారం ఉదయం నుంచి ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. ఎయిర్‌లైన్స్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రయాణికులు. విమానం గోరఖ్‌పూర్‌కు ఎప్పుడు బయల్దేరుతుందో అధికారులు స్పష్టత ఇవ్వలేదు.

# ఎల్లో అలర్ట్

**మధ్యాహ్నం వేళ బయటకు రావద్దు**

**ఏడో తేదీ నుంచి 11 వరకు అక్కడక్కడా మోస్తరు వానలు : వాతావరణశాఖ వెల్లడి**

హైదరాబాద్: వడగాల్పుల హెచ్చరిక నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల ప్రాంతంలో పౌరులు బయటకు రావద్దని తెలంగాణ ఆరోగ్యశాఖ హెచ్చరించింది.అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దీంతో ఎండ సమయంలో బయటకు రావద్దని పౌరులను అప్రమత్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సైతం హెల్త్ అడ్వైజరీ విడుదల చేసింది. రాష్ట్రంలో శని, ఆదివారాల్లో పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముందనీ, అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అదే సమయంలో తీవ్ర



వేడితో పాటు తేమ వల్ల అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే ప్రమాదముందని సూచించింది. అయితే, భానుడు భగభగతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి ఉపశమనం కలిగించేలా మేఘసందేశం వాన కబురును పట్టుకొచ్చింది. ఈ నెల ఏడో తేదీ నుంచి 11వ తేదీ వరకు రాష్ట్రంలో అక్కడక్కడా తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడొచ్చనే చల్లని కబురును అందించింది. 9న ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకే పరిమితమయ్యే అవకాశముంది. అదీ అక్కడక్కడా పడే సూచనలున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లు కూడా పడే అవకాశాలు న్నాయి. ఈ నేపథ్యంలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఆ ఐదు రోజుల పాటు మూడు నుంచి నాలుగు డిగ్రీలు తగ్గే సూచనలున్నాయి. అయితే, మిగతా ప్రాంతాల్లో వడగాల్పులు వీయడంతో పాటు గాలిలో తేమశాతం బాగా తగ్గే సూచనలున్నాయి.

# నాచారంలో తాగునీటి కటకట

**- వట్టిపోయిన ఎస్టీ కాలనీలో బోర్**
**- మూడు రోజులుగా రాని మిషన్ భగీరథ నీరు**
**- వ్యవసాయ బోర్ బావుల వద్దకు పరుగులు తీస్తున్న గిరిజనులు**



మల్హర్ రావు: ఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోనే ఎండలు మండటంతో భూగర్భజలాలు అడుగంటంతో మండలంలోని నాచారం గ్రామంలో ఎస్టీ కాలనిలో (నాయకపోడు వాడ) తాగునీటి కటకట ఏర్పడింది.

వార్డులో ఉన్న బోర్ మోటార్ వట్టిపోవడం,దీనికి తోడుగా మూడు రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజై నీరు రాకపోవడంతో కాలనీ ఆదివాసీ గిరిజనులు గొంతు తడుపుకునేందుకు వ్యవసాయ బోర్ మోటర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. అసలే ఎండలు మండుతున్న నేపథ్యంలో తాగేందుకు గుక్కెడు నీరు లేక అల్లాడుతున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు వ్యవసాయ బోర్ బావుల వద్దకు నీటి వెళితే బోర్ బావుల యజమానులు నీటి కోసం రావద్దని చెబుతున్నట్లుగా గిరిజనులు వాపోతున్నారు.నీటి సమస్యపై స్థానిక అధికారులకు విన్నవిస్తే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు పలుమార్లు ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.ఇప్పటికైనా గిరిజనుల తాగునీటి సమస్యను పరిస్కారం చేయాలని కోరుతున్నారు.

నీటికోసం మూడు రోజులుగా అల్లాడుతున్నాం: జయ గృహిణీ

మా కాలనీలో ఉన్న బోర్ వట్టిపోవడం, మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గొంతు తడుపుకునేందుకు అల్లాడుతున్నాం.ప్రాణాలు కాపాడుకోవడానికి వ్యవసాయ బోర్ బావుల వద్ద బిందెలు,బకెట్లతో నీరు తెచ్చుకుంటున్న పరిస్థితి.ఇప్పటికైనా అధికారులు తాగునీటి సమస్యను పరిస్కారం చేయాలి.

# మావోయిస్టుల పథకాలపై నిఘా

**- బస్తర్‌లో శాంతియుత ఓటింగ్ కోసం విశ్వ ప్రయత్నం**
**- ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు 80 వేల మంది సైనికులు సంసిద్ధం**
**- ప్రతీ 19 మంది ఓటర్లకు ఒక సైనికుడు**
**- నిఘా నీడలో దండకారణ్యం**
**- నూతన పోలింగ్ స్టేషన్లు సైతం ఏర్పాటు**



చర్ల: ఈనెల 19 నుండి జూన్ 1వ తారీకు వరకు దేశవ్యాప్తంగా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మావోయిస్టుల విధ్వంస పథకాలపై పోలీసు బలగాలు నిఘాను కట్టుదిట్టం చేశాయి. మావోయిస్టుల ఎత్తులకు పై ఎత్తు లేస్తూ పోలీసు బలగాలు దూసుకుపోవడానికి సంసిద్ధమవుతున్నట్లు సమాచారం. సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లో ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 7 దశల్లో ఓటింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఫలితం రానుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని 11 స్థానాలకు మూడు దశల్లో ఓటింగ్ జరగనుంది. మొదటి దశలో రాష్ట్రంలోని ఏకైక స్థానమైన బస్తర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటింగ్ జరగనుంది. బస్తర్ అత్యంత సున్నితమైన మావోయిస్టు ప్రభావిత ప్రాంతం. మావోయిస్టుల సమస్య ఉన్న ఈ పార్లమెంటరీ నియోజకవర్గంలో తొలి దశలోనే భారీ బందోబస్తులో ఓటింగ్ నిర్వహించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బస్తర్‌లో మావోయిస్టులు రక్తపాతం సృష్టించారు. బస్తర్‌లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మావోయిస్టులు తమ కుటిల పథకాలను అమలు చేయడం గమనార్హం. బస్తర్‌లో ఎన్నికల సందర్భంగా మావోయిస్టులు ప్రజాస్వామ్య పండుగను బహిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. దానికి అవిధేయత చూపేవారిని టార్గెట్ చేయడానికి వారు వెనుకడుగు వేయరు. ఎన్నికల సమయంలో, మావోయిస్టులు ప్రజా ప్రతినిధులు, భద్రతా సిబ్బంది పోలింగ్ పార్టీలు లేదా అమాయక గ్రామస్థులను లక్ష్యంగా చేసుకుంటారు. బస్తర్‌లో ఎన్నికల సమయంలో హింస సర్వసాధారణం. బస్తర్ ఎన్నికల చరిత్రలో ఓటింగ్ సమయంలో మావోయిస్టులు కోసం ఇప్పిన పాము వలె బుసలు కొడుతూ చాలా చోట్ల రక్తం చిందించారు. ఈ క్రమంలో 2013 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరివర్తన్ యాత్రపై మావోయిస్టులు దాడి చేశారు. ఇందులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరణించారు. 30 మంది వరకు కాంగ్రెస్ నాయకులు మరణించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో దంతెవాడలో బీజేపీ ఎమ్మెల్యే బీమా మాండవి కాన్వారుపై దాడి జరిగింది. ఇందులో ఎమ్మెల్యేను మందుపాతరతో హత్య చేశారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మావోయిస్టులు ఎలాంటి నేరాలకు పాల్పడలేదు. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి భయాందోళనలు రేపేందుకు ప్రయత్నిస్తోంది. దీంతో బస్తర్‌లో భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేస్తున్నారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతం కావడంతో కేంద్ర పారామిలటరీ బలగాలను మోహరించేందుకు భద్రతా విభాగం సన్నాహాలు ప్రారంభించింది. బస్తర్ లోక్‌సభ పార్లమెంటరీ స్థానంలో మొత్తం 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అన్ని అసెంబ్లీ స్థానాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు. ఇలాంటి పరిస్థితుల్లో బస్తర్‌లో మోహరించిన సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఎస్టీఎఫ్, డీఆర్జీ సైనికులతో పాటు ఎన్నికల సంఘం అదనపు బలగాలను కూడా పంపనుంది.

శాంతియుత ఓటింగ్ కోసం మోహరించనున్న 80 వేల మంది సైనికులు బస్తర్ లోక్‌సభ స్థానంలో శాంతియుతంగా ఓటింగ్ నిర్వహించేందుకు 80 వేల మంది సైనికులకు కమాండ్ ఆఫ్ సెక్యూరిటీ ఇవ్వనున్నారు. బస్తర్ లోక్‌సభ నియోజకవర్గంలో 1,46,6337 మంది ఓటర్లు ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, 19 మంది ఓటర్ల వెనుక ఒక భద్రతా సిబ్బందిని మోహరిస్తారు. దీంతో పాటు కొత్త క్యాంపులు ప్రారంభించిన బస్తర్‌లోని అంతర్గత ప్రాంతాల్లో కూడా ఈసారి ఓటింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్నందున అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, బయటి నుంచి బస్తర్ కు వచ్చే వారిపై నిఘా ఏర్పాటు చేసి భద్రతా బలగాలను మోహరించేందుకు కృషి చేస్తామని బస్తర్ ఐజీ సుందర్ లాల్‌పి తెలిపారు. వరుస ఎన్‌కౌంటర్లతో దండకారణ్యం దద్దరిల్లుతూ ఉంటే ప్రతీకర చర్యతో రగిలిపోతున్న మావోయిస్టులు ఏ సమయంలో ఎటు నుండి విరుచుకుపడతారో అర్థం కాని సందిగ్ధంలో ఆదివాసీ గ్రామాల్లో ఉన్న గిరిజనలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.

# హమాలీల సమస్యలు పరిష్కరించాలి

**- ఎస్పీకి కార్మిక సంఘాల వినతి**



కొత్తగూడెం: పాల్వంచ పట్టణంలో రిలయన్స్ స్టోర్‌లో స్థానిక హమాలీలకు అన్ లోడింగ్‌పని ఇస్తూ చేసుకున్న ఒప్పందాన్ని అమలుకు సహకరించాలని ఎస్పీ రోహిత్ రాజుని కలిసిన సీఐటీయూ, ఏఐటియూసీ ప్రతినిధులు కోరారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యను ఎస్పీకి వివరించారు.

గత సంవత్సరం అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో రిలయన్స్ ప్రతినిధులతో భద్రాచలం రోడ్ హమాలీ యూనియన్, సీఐటియూతో జరిగిన చర్చల్లో పరస్పరం అంగీకారానికి వచ్చిన అన్ లోడింగ్ పని ఒప్పందాన్ని అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని చెప్పారు. స్టోర్ ఎదుట ధర్నా చేసిన ప్రతీ సందర్భంలో హామీ ఇవ్వడం, వాయిదాలు మీద వాయిదాలు పెట్టడం చేస్తున్నారని తెలిపారు. దీని వల్ల హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్పీకి సీఐటీయూ, ఏఐటీయూసీ ప్రతినిధి బృందం వివరించారు. గత 29 సంవత్సరాల క్రితం పాల్వంచ పట్టణంలో లోడింగ్, అన్ లోడింగ్ పనిని ఏయే ప్రాంతాలు ఏఏ యూనియన్‌లు చేయాలో సమస్య ఎదురైనప్పుడు జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి సమక్షంలో చర్చలు జరిగి, యూనియన్‌ల మధ్య ఏరియాలను నిర్ణయిస్తూ ఒక ఆర్డర్‌ని ఇచ్చారని తెలిపారు. దాని ఆధారంగా రిలయన్స్ స్టోర్‌లో అన్ లోడింగ్ పనిని భద్రాచలం రోడ్ హమాలీ యూనియన్‌కి ఇవ్వాలని అన్నారు.

దీని ప్రకారంగానే రిలయన్స్ యాజమాన్యం దగ్గర చర్చలు జరిగాయని, ఈ చర్చల్లో ఐదుగురు హామాలిలను పనిలో తీసుకుంటామని, నెలకు రూ.75 వేలు ఇస్తామని అంగీకరించారని అన్నారు. జనవరి 1 నుండి పనిలోకి తీసుకుంటామని చెప్పినప్పటికీ మూడు నెలలు పూర్తి అయినప్పటికీ నేటి వరకు ఒప్పందాన్ని అమలుకు సిద్ధపడటం లేదని అన్నారు. ఈ ఒప్పందాన్ని అమలుకి సంపూర్ణంగా సహకరించాలని ఎస్పీని కార్మిక సంఘాల నాయకులు కోరారు. సమస్యపై స్పందించిన ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ కార్మికులది న్యాయమైన సమస్య ఆని, సమస్య పరిష్కారంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీని కలిసిన ప్రతినిధి బృందంలో సీఐటియూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్, ఉపాధ్యక్షులు ఎంవి.అప్పారావు, దొడ్డ రవి కుమార్, ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శులు డి.వీరన్న, కె.సత్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, హమాలీ యూనియన్ నాయకులు గట్టయ్య, రాములు తదితరులు ఉన్నారు.

# పువ్వాడ ఉదరునగర్‌లో భూదందాలు

**- సర్వే నెంబర్ 192లో ఆక్రమణలు**
**- ఇందిరమ్మ ఇళ్లలో కూడా మాయ**
**- 2009లో ప్లాట్ నెంబర్ 253కు ఒకటి, 2017 లో మరో పట్టా**
**- జిల్లాలో భూ అక్రమాలపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలి..**
**- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు డిమాండ్**




ఖమ్మం: రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదరు నగర్‌లో భూ దందాలు కొనసాగుతున్నాయని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు ఆరోపించారు. సర్వే నంబర్ 192లో అనేక భూదందాలు కొనసాగటంపై గతంలో అనేక కథనాలు వెలుగు చూశాయన్నారు. ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడారు. ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ కింద జారీ చేసిన ఇళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ హయాంలో మాయ చేశారని ఆరోపించారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చిన విధంగా అనేక భూ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ నిర్వహించి, దోషులకు శిక్షిస్తామని, ఆ భూములను స్వాధీనం చేసుకొని, నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా జిల్లా కేంద్రం, చుట్టుపక్కల జరిగిన భూభాగోతంపై అనుకున్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు వేగంగా కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజరుకుమార్ అండదండలతో ఆయన పిఏ కిరణ్ అనేక విషయాలలో తల దూర్చి, షాడో మంత్రిగా పేరుగాంచారని, ఇలా అనేక ఆరోపణలు, విమర్శలు ఉన్నప్పటికీ ప్రస్తుత మంత్రులు అధికారులు ఈ విషయంపై ఎలాంటి కార్యాచరణ చేపట్టారు ? అనేది స్పష్టం చేయాలన్నారు. పీఏ కిరణ్ కన్నుసనలో పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ రవి, ఆయన సోదరుడు రాంబాబు పువ్వాడ ఉదరు నగర్‌లో అనేక భూములను కబ్జా చేయడంతో పాటు వాటిని అమ్ముకొని , నిజమైన పేద లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయమై అనేక పత్రికలలో ఎన్నో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వీరి దందాలు పువ్వాడ ఉదయనగర్‌లో ఇంకా కొనసాగుతుండటం గర్హనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా వీరి మాయ, వీళ్ల అక్రమాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇటువంటి అనేక భూ అక్రమాలపై నిజాయితీగాన కమిటీ వేయాలని డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్ చేశారు. 2009లో తాడోజు నాగమణి (భర్త వెంకటాచారి) ప్లాట్ నెంబర్ ఏ / 253తో , సర్వే నెంబర్ 192లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తీసుకున్నారు. కాగా, ఇదే ఇంటి నెంబర్ తో 2017లో అనగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేరే వారి పేరును చేర్చారు. ఇక్కడ వారు నిర్మాణం కూడా సాగించారు. ఈ విషయమై అర్బన్ తాసిల్దార్‌తో పాటు ఎంపీడీవోలు, ఆర్డీవోలు, సీపీ, జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త మంత్రుల హయాంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు బాధితుడు తాడోజు వెంకటాచారి ప్రెస్‌క్లబ్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోతు భద్రు నాయక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్. నజీమా, సావిత్రి మాత సైన్యం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి లు మాట్లాడుతూ ఈ భూ అక్రమాల వెనుక అధికారుల పాత్రపై కూడా విచారణ నిర్వహించి, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకంగా పట్టాలు పొందిన పేద వర్గాలకు అన్యాయం జరగకుండా, వారూ నిరాశ్రయులు కాకుండా నిజమైన లబ్ధిదాలను గుర్తించి, స్వాధీనం చేసుకుంటున్న ప్లాట్లను వారికి కేటాయించి, న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక కో - కన్వీనర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలి

**- వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు**



కూసుమంచి: గతంలో కేంద్ర ప్రభుత్వం 2005లో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి సమగ్రమైన నిధులు కేటాయించి 200 రోజులు పని కల్పించి రోజుకు రూ .600 రూపాయలు చొప్పున కేటాయించాలని, కేంద్ర బడ్జెట్లో 2,50,000 కోట్లు కేటాయించి, వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, కూలి బీమా, కూలి బంద్ సౌకర్యాలు కల్పించాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని పోచారం గ్రామంలో వ్యవసాయ కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి వ్యవసాయ రంగాన్ని ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగసంస్థలను వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తూ అప్పచెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నారని, సంపన్నులకు పనురాయితీ ఇస్తూ పది లక్షల కోట్ల రూపాయలు రద్దు చేశారన్నారు. ప్రజలపై పన్ను రూపంలో వేసి వసూలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కాలంలో పోరాటం నిర్వహించాలని, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండ ల కార్యదర్శి గన్యా నాయక్, గ్రామ నాయకులు వెంకట్,నారా యణ, రంగయ్య, మస్తానయ్య, వెంకట్, లక్ష్మి, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న నూతన ప్రభుత్వం

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజు**




ఖమ్మం: గత ప్రభుత్వం లాగానే నూతన ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజు ఆరోపించారు. శుక్రవారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ 46 వ జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించారు. ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 23 ఏళ్ల వయసులోని సైతం చిరునవ్వుతో ముద్దాడినటువంటి భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని విద్యరంగ సమస్యల పరిష్కారం కోసం ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు డైట్ చార్జీలను ఇవ్వకుండా ఇదే రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ. వీరభద్రం మాట్లాడుతూ విద్యారంగంలో సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ అని, భవిష్యత్తులో ఇంకా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, వెంకటేష్, సరళ, సంగీత సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్, వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేందర్, వెంకటలక్ష్మి, నాగరాజు, ఉమేష్, వరుణ్, యశ్వంత్, వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు శ్వేత, తిరుమల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 కూలి ఇవ్వాలి

**- వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నెకంటి**




ఖమ్మంరూరల్: ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నెకంటి సంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో శుక్రవారం వ్యకాస ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశం కారుమంచి గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంగయ్య మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టాక ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు అనేక ఎత్తుగడలు అమలు చేశారన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 2.64 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా తక్కువ మొత్తంలో నిధులు కేటాయించి పని దినాలు, వేతనం తగ్గించిందన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి పని చేస్తున్న కూలీలకు గౌరవ వేతనం ఇచ్చి, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్‌రెడ్డి, వ్యకాస మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు కత్రం ఉపేందర్, యాదగిరి, గుంటి వెంకన్న, నాగయ్య, వెంకటేశ్వర్లు, తుమాటి నాగయ్య, చంద్రయ్య, పగిడిపల్లి వెంకట్రావు, సైదులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మిస్ జానకి' చిత్ర ప్రారంభోత్సవం

ఎన్ ఎన్ చాందిని క్రియేషన్స్ బ్యానర్ పై నాగరాజు నెక్కంటి నిర్మాణ సారథ్యంలో బిగ్ బాస్ ఫేమ్ అశ్విని శ్రీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిస్ జానకి. సతీష్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈరోజు అత్యంత ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించుకుంది. సీ కళ్యాణ్ క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూవీ టీమ్ మీడియా సమావేశం నిర్వహించారు.

మంచి కథను అందించాలనే రెండు సంవత్సరాల క్రితం రాసుకున్న కథ అని, ఇన్నాళ్లకు ఓ మంచిటీమ్ తో కుదిరింది అని నటుడు మహేష్ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి ఏకధాటిగా 30 రోజులు రెగ్యూలర్ షూటింగ్ జరుపుకుంటుందని, ఆ తరువాత మరో షెడ్యూల్ తో షూటింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఇది లేడీ ఓరియెంటెడ్ చిత్రం అని నటీ అశ్విని శ్రీ కు మంచి పేరుతీసుకొస్తుందని పేర్కొన్నారు.

అశ్విని శ్రీ మాట్లాడుతూ.. బిగ్ బాస్ తరువాత చాలా స్టోరీలు విన్నాను కానీ మిస్ జానకి స్టోరీ విన్నప్పుడు చాలా బాగుంది. చాలా డిఫరెంట్ గా ఉందని వెంటనే ఈ సినిమానే చేయాలని ఫిక్స్ ఐనట్లు తెలిపారు. ఈ సినిమాలో తన క్యారెక్టర్ చాలా బాగుందని డీజే టిల్లు సినిమాలో రాధిక క్యారెక్టర్ ల అందరికి గుర్తుండిపోతుంది అని తెలిపారు. ఇక ప్రొడ్యూసర్ నాగరాజు నెక్కంటి కు థ్యాంక్స్ చెప్పారు. డైరెక్టర్ సతీష్ కుమార్ ఈ సినిమాతో మంచి విజయం అందుకుంటాడు అని వెల్లడించారు.

డైరెక్టర్ సతీష్ కుమార్ మా?ట్లాడుతూ.. అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ నాగరాజు నెక్కంటి కు థ్యాంక్స్ చెప్పారు. అలాగే కథ నమ్మి తనతో జర్నీ చేస్తున్న నటీనటులకు, టెక్నిషన్స్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా కచ్చితంగా అందరికి? నచ్చుతుందని త్వరలోనే షూటింగ్ ప్రారంభించి మంచి అవుట్ ఫుట్ ఇస్తామని




నమ్మకంతో టీమ్ అంతా ఉన్నట్లు పేర్కొన్నారు.

శాని సాల్వమని మాట్లాడుతూ.. కథ చాలా బాగుందని, ముఖ్యంగా హీరోయిన్ కు చాలా మంచి పేరు వస్తుందని అన్నారు. అలాగే ఈ సినిమాలో తనకు ఓ మంచి క్యారెక్టర్ ను రాశారని, అది తెరపై ఎలా వస్తుందో చూడాలనే అతృత ఉన్నట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ సతీష్ కుమార్, మహేష్ కుమార్ ఎంతో హార్డ్ వర్క్ చేస్తున్నారని పేర్కొన్నారు. డైరెక్టర్ సతీష్ కుమార్, మహేష్ కుమార్ ఇద్దరు సినిమా కోసం ఎలా కష్టపడుతున్నారో దగ్గరుండి చూస్తున్నట్ల యాక్టర్ లోబో పేర్కొన్నారు. ఇది చిన్న సినిమా కాదు అని తెలిపారు. కథ బాగుండాలి అదొక్కటే టార్గెట్ పెట్టుకోవాలి అంతేకానీ చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా ఏమి లేదని వెల్లడించారు. సినిమాలో ఒక్క ఛాన్స్ వస్తే చాలు అనుకున్న జూనియర్ ఆర్టిస్ట్ స్థాయి నుంచి ఇప్పుడు లోబో అంటే అందరూ గుర్తిస్తున్నారంటే దానికి కారణం బిగ్ బాస్ అని అన్నారు. ఈ సినిమాలో లెజండరీ పర్సన్ తనికెళ్ళ భరణి తో కాంబినేషన్ సీన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. సినిమాకు మంచి పేరు వస్తుందని ప్రొడ్యూసర్ కు ధన్యవాదాలు తెలిపారు.

డాన్స్ మాస్టర్ సత్య మాట్లాడుతూ... ఇలాంటి సినిమాలను సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ కు థ్యాంక్స్ చెప్పారు. అలాగే కథ నచ్చి ప్రొడ్యూస్ చేస్తున్న నాగరాజు నెక్కంటి కు, హీరోయిన్ గా నటిస్తున్న అశ్విని శ్రీ కు, డైరెక్టర్ సతీష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

నటీనటులు: అశ్విని శ్రీ, చిత్రం శ్రీను, తనికెళ్ళ భరణి, అలీ, మహేష్ కుమార్, లోబో, బిగబాస్ శాని, తదితరులు

## ప్రపంచ సినిమా చరిత్రలో రామ్ గోపాల్ వర్మ "యువర్ ఫిల్మ్' ప్రకటన



డెన్ వేదికగా ఈరోజు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ 'యువర్ ఫిల్మ్' అనే కాన్సెప్ట్ ని ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ప్రేక్షకులే సినిమా హిట్ ఫ్లాప్ నిర్ణయిస్తారు కాబట్టి, ఆ ప్రేక్షకులే సినేమాకు సంబందించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, సినిమాటోగ్రాఫర్ ఇలా అన్ని టెక్నీషియన్స్ ను ఖీఉఎ వెబ్సైట్ ద్వారా ఓటింగ్ పద్దతిలో, ప్రజలే ఎన్నుకుని, అందులో ముందంజలో ఉన్న వారితో సినిమా చిత్రీకరణ ఖీఉఎ నిర్మాతగా ఆరు నెలలలో తీసి రిలీజ్ చేస్తారు. సినిమా కథనీ ఖీఉఎ వెబ్సైటులో (తీణలటవని.ఇనీఎ) ఒక రెండు లైన్సులో పెట్టి, ఆ కథ లైను నచ్చిన ఆక్టర్స్, డైరెక్టర్స్, డిఓపి, మూజిక్ డైరక్టర్ ఇలా అందరూ కూడ అప్లై చేసుకోవచ్చు, ప్రేక్షకులు ఇంటరెస్ట్ ఉండి అప్లై చేసుకున్న ప్రతి డిపార్ట్మెంట్ వారికి, ఎవరి వర్క్ నచ్చిందో వారిని ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటారు.. ఉదాహరణకి హీరో కొసం ఒక 1000 మంది అప్లై చేస్తే అందులో నుండి ఒక 50 మందిని ఖీఉఎ డెన్ టీమ్ షార్ట్ లిస్ట్ చేసి వెబ్సైట్ లో పెడతారు, ఆ తరవాత ఖీఉఎ పెట్టే టాస్క్ లని బట్టి వారు ఆడిషన్స్ ఇస్తూ ఉంటారు, ఆ ఆడిషన్స్ లో ప్రేక్షకులకు ఎక్కువ ఎవరు నచ్చితే అతను హీరోగా సినిమా తీస్తారు, ఇదే తరహాలో హీరోయిన్, డైరెక్టర్స్, డిఓపి ఇలా అందరూ కూడా ప్రేక్షకుల ద్వారా ఎన్నుకోబడతారు..

ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల కోసం ఎన్నుకున్నదే ప్రజాస్వామ్యం అలానే ప్రెక్షకుల చేత, ప్రేక్షకుల కొరకు, ప్రేక్షకుల కోసం చేసే సినిమాలే ఈ యువర్ ఫిల్మ్ ఐడియా, ఈ యువర్ ఫిల్మ్ అనేది భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల వారితో నిర్మాణం ఖీఉఎ డెన్ నుండి జరుగుతుంది

# ప్రేక్షకాదరణ పొందిన "వెలుగై కదిలావే" పాట

హైదరాబాద్: 'వెలుగై కదిలావే' పాటతో శ్రోతల మన్ననలను పొందుతున్న సుమంత్ బొర్రా, వెంకటేష్ వుప్పల, తిరునగరి శరత్ చంద్ర.. 'పడిపోయా', 'ఎలా మరి ఇకరావా?', 'మాయ చేశావే', 'ఈ నైటే', 'లైఫంత హెూలీ' వంటి పాటలతో ఒక ఊపు ఊపేసిన ప్లానెట్ రెడ్ మ్యూజిక్ టీమ్ ఈ సారి 'వెలుగై కదిలావే' అనే మెలోడీ సాంగ్ తో మన ముందుకు వచ్చింది. ఈ బ్యూటీఫుల్ అందరిని ఇట్టే ఆకర్షించేస్తోంది. ఎంతో ప్రణాళిక బద్ధంగా ఈ పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు వెంకటేష్ వుప్పల. సుమంత్ బొర్రా నిర్మాణ సారధ్యంలో ఈ పాట రిలీజ్ కావడం మరో విశేషం. వినగానే శ్రోతల హృదయాలను కొల్లగొట్టేలా ఈ పాట ఉంది. ఈ పాటను గళంతో కాకుండా హృదయంతో పాడారా అన్నంత అద్భుతంగా పాడారు సుమంత్ బొర్రా, వెంకటేష్ వుప్పల. ప్రతి ప్రేమికుడు ఈ పాటను తన కోసమే రాశారా అన్నంత మధురంగా ఈ పాటను రాశారు తిరునగరి శరత్ చంద్ర. ఈ పాట ఏప్రిల్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా Amazon, Wynk Music,Jio Saavan, Apple, Anghami, Sportify,Gaana వంటి అన్ని ఆడియో పోర్టల్స్



లో రిలీజ్ అయ్యి అందరి గుండెల్ని తడిమేసింది. సుమంత్ బొర్రా ప్రొడ్యూసింగ్ లో అతి త్వరలో లిరికల్ వీడియో కూడా రిలీజ్ కానుంది.. ఈ పాటకు మ్యూజిక్, మిక్స్,మాస్టరింగ్ వెంకటేష్ వుప్పల అందించారు. సుమంత్ బొర్రా నిర్మాణ సారధ్యంలో ఈ పాట విడుదల అయింది. సుమంత్ బొర్రా, వెంకటేష్ వుప్పల పాడారు. తిరునగరి శరత్ చంద్ర సాహిత్యాన్ని అందించారు. ఎన్నిసార్లు విన్నా తనివితీరని వండర్ ఫుల్ మెలోడీసాంగ్ ఈ "వెలుగై కదిలావే". త్వరలో వీడియో సాంగ్ విడుదల చేయనున్నారు.

# అందమైన ప్రేమకథ

అందమైన ప్రేమకథరక్షిత్ అట్లూరి, కోమలీ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్.వి.ఎస్. స్టూడియోస్ బ్యానర్స్పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మిస్తున్నారు. గోదావరి నేపథ్యంలో లవ్, యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహించారు. ఈనెల 19న ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు.

ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్కు ప్రేక్షకుల నుంచి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా నైజాం ఏరియా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్పి సంస్థ దక్కించుకుంది. రీసెంట్ టైమ్లో ఎన్నో విజయవంతమైన చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేసిన ఈ సంస్థ ఇప్పుడు ఈ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేయనుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'ఓ మంచి కాన్సెప్ట్తో రూపొందిన మా చిత్రాన్ని మైత్రి లాంటి సంస్థ పంపిణీ చేయడాన్ని తొలి విజయంగా భావిస్తున్నాం. గోదావరి నేపథ్యంలో సాగే అందమైన ప్రేమకథకి ప్రేక్షకులం దరూ కచ్చితంగా కనెక్ట్ అవుతారు. ఇప్పటివరకు ఎన్నో ప్రేమకథలు



వచ్చినప్పటికీ వాటితో పోలిస్తే ఇది చాలా భిన్నమైనది' అని మేకర్స్ తెలిపారు. శ్రీమన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ, రంగస్థలం మహేష్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి సమర్పణ %--% గౌరీ నాయుడు, సినిమాటోగ్రాఫర్ %--% శ్రీసాయి కుమార్ దారా, సంగీతం %--% శరవణ వాసుదేవన్.

# దసరా కానుకగా రిలీజ్

దసరా కానుకగా రిలీజ్రజనీకాంత్ టైటిల్ పాత్రలో 'జై భీమ్' ఫేమ్ టీ.జే. జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వేట్టయాన్' సినిమా రాబోతోంది. ప్యాన్ ఇండియన్ రేంజ్లో ఎన్నో ప్రముఖ చిత్రాలను నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై సుభాస్కరన్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు.

ఈ మూవీని ఈ ఏడాది అక్టోబర్లో విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ అభిమానుల్ని ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్లో రజినీ స్టైల్, ఆ నవ్వు, ఆ గన్ను పట్టిన విధానం, ఆ హెయిర్ స్టైల్ అన్నీ కూడా అభిమానులను మెప్పించేలా ఉన్నాయి. ఇక ఈ చిత్రం అక్టోబర్లో విడుదల కానుందని ప్రకటించడంతో దసరా పోటీ రసవత్తరంగా మారేట్టు కనిపిస్తోంది. మంజు వారియర్, కిషోర్, రితికా సింగ్, దుషార విజయన్, జీఎం సుందర్, రోహిణి, అభిరామి, రావు రమేష్, రమేష్ తిలక్, రక్షణ,



సాబుమోన్ అబుసమద్, సుప్రీత్ రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచందర్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: ఎస్.ఆర్. కతీర్.

# ఎమోషనల్ థ్రిల్లర్

ఎమోషనల్ థ్రిల్లర్విలక్షణ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా సినిమా 'శబరి'. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో రూపొందింది. మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. మహర్షి కూండ్ల చిత్ర సమర్పకులు. అనిల్ కాట్జ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మే 3న సినిమా విడుదల చేయనున్నట్లు నిర్మాత తెలిపారు. నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ 'సరికొత్త కథాంశంతో తీసిన సినిమా 'శబరి'. కథ, కథనాలు ఇన్నోవేటివ్గా ఉంటాయి. స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్ చిత్రమిది. వరలక్ష్మీ శరత్ కుమార్తో సినిమా చేయడం సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు ఆమె నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటుందీ సినిమా. ముఖ్యంగా ఆమె నటన 'వావ్' అనేలా ఉంటుంది. తెలుగు, తమిళ వెర్షన్స్ ఫస్ట్ కాపీ రెడీ అయ్యింది. అవుట్ పుట్ పట్ల మేం చాలా హ్యాపీగా ఉన్నాం. సినిమా మాకు అంతలా నచ్చింది. మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు సైతం పూర్తి అయ్యాయి. వరల్డ్ ఆఫ్ శబరి పేరుతో విడుదల చేసిన వీడియోకి మంచి రెస్పాన్స్ వచ్చింది. మే 3న పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్నాం. అన్ని భాషలు, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే చిత్రమిది' అని చెప్పారు. వరలక్ష్మీ శరత్ కుమార్, గణేష్ వెంకట్రామన్, శశాంక్, మైమ్ గోపి, సునయన, రాజశ్రీ నాయర్, మధునందన్, రషిక బాలి, వైవా రాఘవ, ప్రభు, భద్రం, కృష్ణతేజ, బిందు పగిడిమర్రి, ఆశ్రిత వేముగంటి, హర్షిని కోడూరు, అర్చన అనంత్, ప్రమోదిని బేబీ నివేక్ష, బేబీ కృతిక తదితరులు ఈ చిత్రంలో తారాగణం. ఈ చిత్రానికి రచనా సహకారం: సన్నీ నాగబాబు, పాటలు: రహమాన్, మిట్టపల్లి సురేందర్, ఫైట్స్: నందు %--



% నూర్, కొరియోగ్రాఫర్స్: సుచిత్ర చంద్రబోస్ %--% రాజ్ కృష్ణ, ఆర్ట్ డైరెక్టర్: ఆశిష్ తేజ పూలాల, ఎడిటర్: ధర్మేంద్ర కాకరాల, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: రాహుల్ శ్రీవాత్సవ, నాని చమిడి శెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సీతారామరాజు మల్లెల, సంగీతం: గోపి సుందర్, సమర్పణ: మహర్షి కూండ్ల, కథ-మాటలు- స్క్రీన్ప్లే- దర్శకత్వం: అనిల్ కాట్జ్.

# వాస్తవ సంఘటనలతో తంగలాన్

వాస్తవ సంఘటనలతో తంగలాన్విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ ''తంగలాన్''. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా

ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాను పా రంజిత్ నీలమ్ ప్రొడక్షన్స్తో కలిసి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. హీరోయిన్ పార్వతీ తిరువోతు బర్త్ డే సందర్భంగా ఇందులో ఆమె నటించిన గంగమ్మ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ని రిలీజ్ చేశారు. మహిళా రైతు క్యారెక్టర్లో ఆమె నటిస్తున్నట్లు ఫస్ట్ లుక్ ద్వారా తెలుస్తోంది. ఈ సినిమాను త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన పోస్టర్స్, టీజర్కు మంచి రెస్పాన్స్ వచ్చింది. విక్రమ్ను ఓ కొత్త నేపథ్యంలో, విభిన్నమైన క్యారెక్టర్లో దర్శకుడు పా.రంజిత్ చూపించబోతున్నారు.

'వాస్తవ సంఘటనల ఆధారంగా కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని దర్శకుడు పా.రంజిత్ అత్యంత సహజంగా తెరకెక్కిస్తున్నారు. కథానుగుణంగా ఇందులోని పాత్ర కోసం విక్రమ్ సైతం అందర్నీ



ఆశ్చర్యపరిచేలా మేకోవర్ అయ్యారు' అని చిత్ర యూనిట్ తెలిపింది. చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బు దురై తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం - జీవీ ప్రకాష్ కుమార్, ఆర్ట్ - ఎస్ ఎస్ మూర్తి, ఎడిటింగ్ - ఆర్కే సెల్వ, స్టంట్స్ - స్టన్నర్ సామ్, నిర్మాత - కేఈ జ్ఞానవేల్ రాజా, దర్శకత్వం - పా రంజిత్.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**